WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్/మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhi telangana

విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి : 1
సంచిక : 46
సోమవారం
21.10. 2024






# ధైర్యం, త్యాగంతోనే విజయం

## ప్రపంచంతోనే తెలంగాణ పోటీ

- రిస్క్ తీసుకుంటేనే లక్ష్యం సాధిస్తాం
- నగరాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం
- ఇందుకు అందరి సహకారం అవసరం
- స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం
- ఐఎస్బీ విద్యార్థులు బ్రాండ్‌అంబాసిడర్లు
- ఎక్కడికెళ్లినా రాష్ట్రం, హైదరాబాద్ గురించి చెప్పండి
- ఐఎస్బీ లీడర్‌షిప్‌సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

**వారధి న్యూస్, హైదరాబాద్ :** హైదరాబాద్ నగరాన్ని ప్రపంచస్థాయి నగరంగా నిలబెట్టడంలో అందరి సహకారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. దేశంలోని నగరాలతో కాకుండా, న్యూయార్క్, ప్యారిస్, టోక్యో, సియోల్ వంటి నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలని కోరుకుంటున్నట్టు సీఎం చెప్పారు. ఐఎస్బీ విద్యార్థులు హైదరాబాద్, తెలంగాణతో పాటు న్యూ ఇండియాకు బ్రాండ్ అంబాసిడర్లు అని, తెలంగాణను ట్రిలియన్ ఎకానమీ ఆర్థిక వ్యవస్థగా

మిగతా 2 లో

“ జీవితంలో రిస్క్ లేకుండా గొప్ప విజయాలు సాధించలేమని, త్యాగాలు చేయకుండా గొప్ప నాయకులు కాలేమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గొప్ప పనులు చేయాలంటే కొంత రిస్క్ తీసుకోవాలని సూచించారు. మంచి నాయకుడిగా ఎదగాలంటే ధైర్యం, త్యాగం కీలకమైన అంశాలన్నారు. ఆవారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియాన్‌స్కూల్‌ఆఫ్‌బిజినెస్(ఐఎస్బీ)లో నిర్వహించిన లీడర్‌షిప్‌సమ్మిట్‌లో సీఎం పాల్గొని, 'లీడర్ షిప్ ఇన్ న్యూ ఇండియా' అంశంపై మాట్లాడారు.

# జీవో 317పై కేబినెట్ సబ్‌కమిటీ రిపోర్టు

## సీఎంకు అందజేసిన మంత్రులు దామోదర, శ్రీధర్‌బాబు



**వారధి న్యూస్, హైదరాబాద్ :** జీవో 317పై మంత్రి వర్గ ఉపసంఘం సీం రేవంత్ రెడ్డికి తుది నివేదిక అందజేసిం. ఈ జీవోను 2021 డిసెంబర్ లో తీసుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దీనిపై కేబినెట్ సబ్ కమిటీ వేశారు. ఈ మంత్రి వర్గ ఉపసంఘాన్ని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఏర్పాటు చేశారు. మంత్రి వర్గ ఉప సంఘం జీవోలోని సమస్యలపై పలుమార్లు ఉపాధ్యాయ సంఘాలు, ఉన్నతాధికారులు, మేధావులతో సమావేశం అయింది.

మిగతా 2 లో

# చికెన్ బిర్యానీలో కప్ప

- గచ్చిబౌలి ట్రిపుల్‌ఐటీ మెస్‌లో ఘటన
- కంగుతిన్న విద్యార్థులు
- సోషల్ మీడియాలో ఫొటోలు వైరల్



**వారధి న్యూస్, హైదరాబాద్ :** చికెన్ బిర్యానీ అంటే.. హైదరాబాద్ వాసులకే కాదు చాలా మందికి ఓ ఎమోషన్. ఏ చిన్న సంతోషకరమైన సందర్భం వచ్చినా దాన్ని బిర్యానీతో సెలెబ్రెట్ చేసుకుంటుం టారు. మటన్ బిర్యానీ, ప్రాన్స్ బిర్యానీ, ఫిష్ బిర్యానీ ఇలా ఎన్ని ఉన్నా.. చాలా మందికి చికెన్ బిర్యానీ అంటేనే ఇష్టం. అయితే.. చికెన్ బిర్యానీ రుచికరంగా రావాలంటే.. సాధారణంగా చికెన్‌తో పాటు లవంగాలు, యాలాకులు, దాల్చిన చెక్క లాంటి సుగంధద్రవ్యాలతో పాటు పుదీనా, కొత్తమీర వేసి..

మిగతా 2 లో



# మంత్రాల నెపంతో కుటుంబంపై దాడి

- పోలీసులను ఆశ్రయించిన బాధితులు
- 13 మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు

2 లో..

# వాటి జోలికి వెళ్లం

- సీఎం ఆదేశాలకు కట్టుబడి ఉంటాం
- అనుమతులున్న వారు భయపడొద్దు
- చెరువుల వద్ద అనుమతులున్నా కూల్చేస్తామనేది అవాస్తవం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్

**వారధి న్యూస్, హైదరాబాద్ :** అనుమతులున్న నిర్మాణాల ను హైడ్రా కూల్చివేయబోదని ఆ సంస్థ కమిషనర్ ఏవీ రంగనాథ్ మరోసారి స్పష్టం చేశారు. చట్టబ ద్ధమైన అనుమతులతో నిర్మాణాలు చేపట్టిన వారెవరూ భయపడాల్సిన అవసరం లేదని ఆయన భరో సా ఇచ్చారు. ఆయన ఆదివారం మీడియాతో ముచ్చటించారు. చెరువుల వద్ద అనుమతులున్న నిర్మాణాలను సైతం కూల్చివేస్తామంటూ

మిగతా 2 లో



# ఢిల్లీలో భారీ పేలుడు

- సీఆర్పీఎఫ్ పాఠశాల వద్ద ఘటన
- భవనాలు, వాహనాల అద్దాలు ధ్వంసం
- 2 కిలో మీటర్ల వరకు పేలుడు శబ్దం
- రంగంలోకి దిగిన ఎన్ఐఏ బృందం

2 లో..



# చీఫ్ మినిస్టర్ కాదు.. చీటింగ్ మ్యాన్

- ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్
- మోసం చేసిన కాంగ్రెస్‌ను నిలదీద్దాం
- హామీలు అమలు చేసేదాకా వదలం
- రైతు వ్యతిరేక రేవంత్ రెడ్డిపై పోరాటం చేద్దాం
- అలయ్ బలయ్‌లో హరీశ్‌రావు పిలుపు

3 లో..





# నాడు విస్మరించి నేడు మొసలి కన్నీరు

- ఇప్పుడు ధర్నాలు చేయడం హాస్యాస్పదం
- అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రైతుల కోసం రూ.50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- ఆర్థిక క్రమశిక్షణతో పంట రుణమాఫీ చేస్తున్నాం
- దీపావళి నుంచి పేదలకు ఇండ్ల పంపిణీ
- ఖమ్మంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2 లో..

- ఇందిరమ్మ రాజ్యం ముసుగులో నఫ్రత్‌కా బజార్
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్
- గ్రూప్స్ అభ్యర్థి రోదిస్తున్న వీడియో 'ఎక్స్'లో పోస్ట్



# ప్రజాపాలన ఇదేనా?

**వారధి న్యూస్, హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజాపాలన ఇదేనా? అని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పదేండ్ల తర్వాత వచ్చిన ఉద్యోగ అవకాశం మళ్లీ రాదని, తెలుగు అకాడమీ పుస్తకాలు చెల్లవని అంటున్నారని ఓ గ్రూప్స్ అభ్యర్థి రోదిస్తున్న వీడియోను ఆయన ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి సంజయ్‌సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యం ముసుగులో విద్వేశాల బజార్ తెరిచిందని విమర్శించారు. భవిష్యత్ తరం వీధుల్లో లాఠీచార్జీలతో విలపిస్తున్నప్పుడు రాష్ట్ర పునర్నిర్మాణం గురించి మాట్లాడే హక్కు లేదని కేంద్రమంత్రి మండిపడ్డారు.

# జీతాలిచ్చే పరిస్థితిలో రాష్ట్రం లేదు

- కాంగ్రెస్‌వి నంగనాజి మాటలు
- రెండు నెలల్లో ఆరు దేవాలయాలు ధ్వంసం
- ఉన్మాదులు ఎక్కడ ఉన్నా వదిలిపెట్టం
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఫైర్

2 లో..



# ధైర్యం, త్యాగంతోనే విజయం

(మొదటిపేజీ తరువాయి)

మార్చాలన్న లక్ష్యసాధనలో సహకరించాలని, వెళ్లే ప్రతి చోట తెలంగాణ, హైదరాబాద్ గురించి మాట్లాడాలని సూచించారు. రాష్ట్రంలో స్కిల్స్ యూనివర్సిటీ, గచ్చిబౌలిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని, హైదరాబాద్ నగరాన్ని దేశానికి ఒక రోల్ మాడల్ గా, గ్లోబల్ లీడర్ గా తీర్చిద్దాలన్నదే తమ ఆలోచన అని సీఎం చెప్పారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, మన్మోహన్‌సింగ్, పీవీ నరసింహారావు సహా ఎంతోమం నాయకులు మనందరికీ ఆదర్శ మని సీఎం అన్నారు. నాయకత్వ లక్షణాలను వారి నుంచే నేర్చుకున్నానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నాయకులు డబ్బు, సమయం, వ్యక్తిగత జీవితం.. ఇలా అన్నీ త్యాగం చేయాలని, మంచి లీడర్ కావాంటే ధైర్యం, త్యాగం ఉండాలని, సిగ్గుపడకుండా ప్రజలతో మమేకమవ్వాలన్నారు. ఐఎస్‌బీలో ఉన్న వారంతా రాష్ట్రం, దేశానికి అంబాసిడర్లు అని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను 600 మిలియన్ సిటీగా మార్చేందుకు మీ అందరి సహకారం కావాలన్నారు. తెలంగాణను ఇతర రాష్ట్రాలతో



పోల్చనని, న్యూయార్క్, లండన్, పారిస్‌తో పోల్చాలనుకుంటానని చెప్పారు. మీర ంతా తెలంగాణలో 2, 3 ఏళ్లు పనిచేయాలని, తమ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల తరహాలో మంచి జీతాలు ఇవ్వలేకపోవచ్చు గానీ, మంచి సవాళ్లు, జీవితానికి సరిపడా నాలెడ్జ్ అందిస్తుందని చెప్పారు. దురదృష్టవశాత్తు ఒలింపిక్స్‌లో భారత్ స్వర్ణపతకాలు గెలవలేకపోయిందని, అక్కడ అత్యధిక పతకాలు గెలవడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. వ్యాపారాల్లో రాణిస్తున్న వారు ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు



# జీవో 317పై కేబినెట్ కమిటీ రిపోర్టు

(మొదటిపేజీ తరువాయి)

దీంతో పాటు ఆన్‌లైన్‌ద్వారా ఉద్యోగుల అభిప్రాయాలను తీసుకుంది. ఈ జీవోపై సీఎం త్వరలోనే అనుకూల నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. డిసెంబర్ 2021లో జీవో 317 ఇచ్చారు. దీని ప్రకారం ఉద్యోగాల కేటాయింపులో జోనల్ వ్యవస్థను తీసుకొచ్చారు. 2016లో 10 నుంచి 31 కొత్త జిల్లాలుగా తెలంగాణ పునర్వ్యవస్థీకరించిన తర్వాత ఈ జీవో వచ్చిం. ఈ జీవో జిల్లా కేడర్ పోస్టులకు ఉద్యోగాలు, బలీలపై నిర్ణయం తీసుకునే కేటాయింపు కమిటీలో జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖాధిపతులు ఉండడానికి అవకాశం కల్పిస్తుం. ఈ జీవో ప్రకారం సాధ్యమైనంత వరకు, భార్యాభర్తలు ఒక స్థానిక కేడర్‌లో ఉంచుతారు.

# చికెన్ బిర్యానీలో కప్ప



(మొదటిపేజీ తరువాయి)

పైనుంచి నెయ్యి వేస్తుంటారు. కానీ.. ఈ మధ్య మాత్రం జెర్రిలు, కప్పలు కూడా వేస్తున్నారు. ఇటీవలే.. తెలంగాణలోని ఓ ప్రముఖ రెస్టారెంట్‌లో బిర్యానీలో జెర్రి ఉడకిన ఘటన వెలుగు చూడగా.. ఇప్పుడు ఏకంగా కప్పను వేసి ఉడికించిన ఘటన వెలుగులోకి వచ్చిం. అ ఏదో ఓ హొటల్‌లోనో, లేదా రెస్టారెంట్ లోనో కాదు.. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ట్రిపుల్‌ఐటీలోని మెస్‌లో ఈ ఘటన జరిగిం. ఇ కాస్తా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## ఏం జరిగిందంటే..

గచ్చిబౌలి ట్రిపుల్‌ఐటీలోని కదంబ మెస్‌లో విద్యార్థులకు బుధవారం (అక్టోబర్ 17న) బిర్యానీ పెట్టారు. అయితే, ఓ విద్యార్థికి వడ్డించిన బిర్యానీలో చికెన్ పీస్‌తో పాటు కప్ప కూడా వచ్చిం. అ చూసి ఒక్కసారిగా విద్యార్థికి కడుపులోని పేగులు దేవేసినంత పనైం. అయితే.. బిర్యానీ వండిన తర్వాత.. వడ్డించే గ్యాప్‌లో దారితప్పి వచ్చిన కప్ప అందులో పడిందనుకుందామా అంటే.. అ చనిపోయి పూర్తిగా ఉడికిపోయిన స్థితిలో మసాలాతో కనిపిస్తోం. దీన్ని బట్టి ఆ కప్ప కూడా బిర్యానీతో పాటే ఉడికినట్టుగా తెలుస్తోం. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిర్యానీలో మొన్నటివరకు బొద్దింకనో, ఈగలో, దోమలో వచ్చాయంటే.. ఏదో కనిపించలేదేమో వచ్చాయని సర్దిచెప్పుకుంటే.. ఇప్పుడు ఏకంగా కప్పే దర్శనమివ్వటం అందరినీ అవాక్కయ్యేలా చేస్తోం. ఇది కచ్చితంగా మెస్ నిర్వాహకుల నిర్లక్ష్యానికి నిదర్శనమే అని మండిపడుతున్నారు. బిర్యానీలో ఓ కప్పను ఉడికించారంటే ఎంత జాగ్రత్తగా భోజనాలు వండుతున్నారన్నది ఇట్టే తెలిసిపోతుందని వాపోతున్నారు.

# వాటి జోలికి వెళ్లం

(మొదటిపేజీ తరువాయి)

ప్రచారం జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఈ ప్రచారంలో ఏ మాత్రం వాస్తవం లేదని ఆయన కొట్టిపారేశారు. అనుమతులున్న నిర్మాణాలను కూల్చబోమని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారని చెప్పారు. సీఎం ఆదేశాలకు హైడ్రా కట్టుబడి ఉంటుందని ఏవీ రంగనాథ్ స్పష్టత ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలను, చెరువులను, కుంటలను, నాలాలను కబ్జా చేసినవారికి మాత్రమే హైడ్రా ఒక భూతం లాంటిదని శనివారం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పేదలను మాత్రం ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. హైడ్రా, మూసీ పునరుజ్జీవనం వేర్వేరు అంశాలని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. బీఆర్ఎస్ వాళ్లు అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మూసీని గత పాలకులు పట్టించుకోలేదని అన్నారు.

# ఢిల్లీలో భారీ పేలుడు

- సీఆర్పీఎఫ్ పాఠశాల వద్ద ఘటన
- భవనాలు, వాహనాల అద్దాలు ధ్వంసం
- 2 కిలో మీటర్ల వరకు పేలుడు శబ్దం
- రంగంలోకి దిగిన ఎన్ఐఏ బృందం

**ఢిల్లీ, అక్టోబర్ 20 :** ఢిల్లీలోని రోహిణి ఏరియాలోని సీఆర్పీఎఫ్ పబ్లిక్ స్కూల్ వెలుపల ఆవారం తెల్లవారుజామున భారీ పేలుడు సంభవించిం. ఈ ఘటన దేశ రాజధానిలో సంచలనంగా మారింది. ప్రస్తుతం పేలుడు కేసుని విచారించేందుకు నేషనల్ ఇన్వెస్టిగేషన్ అథారిటీ(ఎన్ఐఏ) రంగంలోకి దిగింది. ఈ పేలుడులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పేలుడు శబ్ధం 2 కిలో మీటర్ల వరకు వినిపించినట్లు ప్రజలు చెబుతున్నారు. పేలుడు నుంచి వచ్చిన షాక్ వేవ్స్ వల్ల పక్కనే ఉన్న భవనాలు, వాహనాల అద్దాలు ధ్వంసమయ్యాయి. షాక్ వేవ్ ప్రభావాన్ని సృష్టించే విధంగా పేలుడు పదార్థాలను ఉంచినట్లు తెలుస్తోం. ప్రాథమిక సమాచారం ప్రకారం.. పేలుడులో ఘన లేదా ద్రవ పదార్థాలను వాడినట్లు తెలుస్తోం. ఇలాంటి కొన్ని సందర్భాల్లో చాలా వేడిని, దట్టమైన, అధిక పీడనం కలిగిన వాయువుగా మార్చబడుతుందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. పేలుడు నుంచి వచ్చిన పదార్థాలు మొదట్లో చుట్టుపక్కల గాలిలోకి చాలా వేగంగా విస్తరించాయి. రిఫ్లెక్టివ్ ప్రెజర్ వల్ల షాక్ వేవ్స్ ఏర్పడుతాయని చెబుతున్నారు. ఈ షాక్ వేవ్స్ వల్ల హై



ప్రెజర్ ఎయిర్ బయటకు వెలువడుతుం. దీంతో సూపర్ సోనిక్ వేగంతో బయటకు వచ్చే ఈ ఎయిర్ భవనాలు, వాహనాల కిటికీలను దెబ్బతీస్తుం. సోర్సెస్ ప్రకారం.. సైట్ వద్ద ఎలాంటి మెటల్ లాంటి వస్తువులు, బాల్ బేరింగ్స్ లేదా ఎలక్ట్రానిక్ పరికరాలు కనుగొనబడలేదు. ఈ ప్రాంతంలోని షాపులకు ఓ సందేశం ఇచ్చేలా పేలుడు జరిగిందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ పేలుడులో పలు దుకాణాలు, నిర్మాణాలు దెబ్బతిన్నాయి, అయితే ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం లేదా గాయాలు కాలేదు. ఎన్ఐఏ అధికారుల బృందం ఘటనా స్థలానికి చేరుకుని, పేలుడు వెనుక ఏమైనా ఉగ్రవాద సంబంధాలు ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. పేలుడుకి గల కారణాలు తెలుసుకునేందుకు ఆ ఏరియాల్లోని సీసీటీవీ ఫుటేజీని స్కాన్ చేస్తున్నారు. పేలుడు ఘటనపై కేంద్ర హోంశాఖ (ఎంహెచ్ఏ) ఢిల్లీ పోలీసుల నుంచి నివేక కోరింది.



# జీతాలిచ్చే పరిస్థితిలో రాష్ట్రం లేదు

- కాంగ్రెస్‌వి నంగనాజి మాటలు
- రెండు నెలల్లో ఆరు దేవాలయాలు ధ్వంసం
- ఉన్మాదులు ఎక్కడ ఉన్నా వదిలిపెట్టం
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఫైర్

**వారధి న్యూస్, మేడ్చల్ :** ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదని బీజేపీ నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది అని వాళ్లే చెబుతున్నారన్నారు. మాటలు గొప్పగా ఉన్నాయి గానీ, చేతలు ఏమి లేని ఎద్దేవా చేశారు. ఆవారం మేడ్చల్‌మండలం గుండ్లపోచంపల్లిలో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో ఈటల రాజేందర్ పాల్గొని మాట్లాడారు. చెరువుల చుట్టూ ఇల్లు కట్టుకున్న వాళ్లు 99 శాతం అక్రమాలు కావని అన్నారు. పట్టాభూముల్లో ప్రభుత్వ అనుమతులతో కట్టుకున్నవని వెల్లడించారు. దొంగల్లాగా ఆ ఆశల సౌధాలను కూలగొట్టడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకించానని తెలిపారు. మొత్తానికి ప్రజల కోపాగ్రానికి గివచ్చి, కూలగొట్టం అని నంగనాచి మాటలైతే మాటలాడుతున్నారని విమర్శించారు. మ-రోవైపు రెండు నెలల్లో ఆరు హిందూ దేవాలయాలను ధ్వంసం చేశారని, కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. హైదరాబాద్ లో బాంబు పేలుళ్లతో ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నామన్నారు. ప్రధాని మోడీ టెర్రరిజం మీద, ఉన్మాదుల మీద ఉక్కుపాదం పెట్టారని అన్నారు. ఈ ఉన్మాదులను ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వపెట్టం అని హెచ్చరించారన్నారు. ఉన్మాదులను పెంచి పోషించడం పాముకు పాలు పోసి పెంచడమేనని అన్నారు. ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోతే, కేంద్రం ఇన్వాల్వ్ కావాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా మేడ్చల్, శామీర్ పేట వరకు మెట్రో తీసుకురావాలని ఇప్పటికే పార్లమెంట్‌లో మాట్లాడానని గుర్తుచేశారు. ఆ ప్రయత్నం కొనసాగిస్తానని అన్నారు. ఇదిలా ఉండగా ముత్యాలమ్మ దేవాలయం వద్ద గాయపడిన సాయి కుమార్ గౌడ్‌ను ఓల్డ్ బోయినపల్లిలో ఈటల రాజేందర్ పరామర్శించారు.



# మంత్రాల నెపంతో కుటుంబంపై దాడి

- పోలీసులను ఆశ్రయించిన బాధితులు
- 13 మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు

**వారధి న్యూస్, తూప్రాన్ :** మంత్రాల నెపంతో ఓ కుటుంబ ంపై 13 మంది దాడి చేశారు. ఈ ఘటన మెదక్‌జిల్లా తూప్రాన్‌మండలం కిష్టాపూర్ గ్రామంలో శనివారం జరిగింది. ఎస్సై శివానందం వివరాల ప్రకారం.. కిష్టాపూ ర్ గ్రామానికి చెందిన దళిత సామాజిక వర్గానికిచెంద భూమెల్ల పోచయ్య మూడు నెలల కిందట అనారోగ్యంతో చనిపోయాడు. శుక్రవారం మృతుడి భార్య కమలమ్మ, కుమారుడు స్వామి, కోడలు నవనీత పెద్దకర్మ(పెద్దలకు) జరుపుకున్నారు. అదే సామాజిక వర్గానికి చెందిన 13 మం మృతుడు 'పోచయ్య ఆత్మ మా ఇళ్ల చుట్టూ తిరుగుతుంది.. నీవే ఆత్మ తిరగడానికి మంత్రాలు చేశావు'.. అంటూ బూతులు తిడుతూ మూకుమ్మడిగా కుమారుడు స్వామిపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. అడొచ్చిన భార్య నవనీత, తల్లి కమలమ్మను చితకబాదా రు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని ఎస్సై శివానందం పేర్కొన్నారు.

# నాడు విస్మరించి.. నేడు మొసలి కన్నీరు

- ఇప్పుడు ధర్నాలు చేయడం హాస్యాస్పదం
- అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రైతుల కోసం రూ.50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- ఆర్థిక క్రమశిక్షణతో పంట రుణమాఫీ చేస్తున్నాం
- దీపావళి నుంచి పేదలకు ఇండ్ల పంపిణీ కార్యక్రమం
- ఖమ్మంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**వారధి న్యూస్, ఖమ్మం :** అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్.. నేడు మొసలి కన్నీరు



కారుస్తూ ధర్నా చేయడం హాస్యాస్పదమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎద్దేవా చేశారు. ఆదివారం ఖమ్మం నగరంలోని పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రైతులకు దాదాపు 50 వేల కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల కాలంలో ఎగ్గొట్టిన రైతు రుణమాఫీ సొమ్మును తాము మొన్న చెల్లించామని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయలేదని గుర్తుచేశారు. నేడు తాము ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రుణమాఫీ చేస్తున్నామని చెప్పారు. దీపావళి నుంచి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. విలీన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యంఖమ్మంలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలు, విలీన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత కృస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిలవడం కారణంగా కాలనీవాసులు దోమలు, చెత్తతో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా యజమానులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని, సంబంధిత భూ యజమానులు స్పంంచని పక్షంలో నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. మన్న నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేసే శగా అధికారులు, ప్రజాప్ర తినిధులు పని చేయాలని సూచించారు. వరదల కారణంగా ముంపునకు గురైన ఇండ్లకు ఇప్పటి వరకు కొంత మంకి పరిహారం అందలేదని దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. నిజంగా వారు పేదలై ఉండి ముంపునకు గురై ఉంటే సర్వే నిర్వహించి పరిహారం అందజేస్తామని స్పష్టంచేశారు.



# చీఫ్ మినిస్టర్ కాదు..
# చీటింగ్ మ్యాన్

- ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్
- మోసం చేసిన కాంగ్రెస్‌ను నిలదీద్దాం
- హామీలు అమలు చేసేదాకా వదలం
- రైతు వ్యతిరేక రేవంత్ రెడ్డిపై పోరాటం చేద్దాం
- అలయ్ బలయ్‌లో హరీశ్‌రావు పిలుపు

**వారధి న్యూస్, కరీంనగర్ :** రైతులను ఘోరంగా మోసం చేసిన కాంగ్రెస్‌పై ఊరుకుందామా? ఉరికిద్దామా? అని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. కరీంనగర్‌జిల్లా కొత్తపల్లి లో మానకొండురు నియోజకవర్గ బీఆర్ఎస్ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం అలయ్ బలయ్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రసమయితో కసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ఉన్న పథకాలు రేవంత్ బంద్‌చేసిండని, మాట తప్పిండని, పథకాలు ఎగ్గొట్టిండని, ప్రతి మహిళకు 25 వేల బాకీ పడ్డాడని విమర్శించారు. హామీలతో దగా చేశాడని ఆరోపించారు. ఆయన ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఎగవేతల రెడ్డి అని విమర్శించారు. చీఫ్ మినిస్టర్ కాదు, చీటింగ్ మ్యాన్ అని అన్నారు. అన్ని పంటలకు బోనస్ అని మోసం చేసిండన్నారు. సన్నాలకు అని మాట మార్చి, ప్రభుత్వ సెంటర్ల వద్ద అమ్మితేనే ఆ బోనస్ ఇస్తా అంటున్నడు మాటలెక్కువ చేతలు తక్కువ అని విమర్శించారు. వర్షాలకు పత్తి దెబ్బ తిన్నదని, ఇప్పటి వరకు పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. ఒక్కో పంచాయతీ సెక్రెటరీ లక్షకు పైగా అప్పుల పాలయ్యిండని చెప్పారు. పండుగకు బుగ్గలు పెట్టేందుకు పైసలు లేని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ వచ్చిందని, ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని చెప్పారు. నిరుద్యోగ యువతపై అరాచకం చేస్తున్నారని, బందిపోట్లు, కిరాతకులు, దొంగలను కొట్టినట్లు ఇష్టం ఉన్నట్లు కొడుతున్నారని వాపోయారు. జీవో 29 రద్దు చేయాలంటే ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. రాజ్యాంగం ప్రకారం రావాల్సిన అవకాశాలను ఎందుకు అడ్డుకుంటున్నారని అన్నారు. పేదల హామీలు అమలు చేసే దాకా సీఎంను వదిపెట్టబోమని, వెంట పడుతామని స్పష్టం చేశారు. మళ్లీ కేసీఆర్ పాలన తెచ్చే వరకు అందరం కలిసి పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.

# మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారు
# రాసి పెట్టుకోండి..

## జాతకం చెప్పిన ప్రముఖ జ్యోతిష్యుడు..!!

రెండు దశాబ్దాలు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం.. దశాబ్దం పాటు ప్రగతి పాలన అందించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు శుభ ఘడియలు రానున్నాయని.. మళ్లీ ముఖ్యమంత్రి కావడం పక్కా అని ఓ ప్రముఖ జ్యోతిష్యుడు జాతకం చెప్పారు. ప్రస్తుతం రాహు కాలం కొనసాగుతోందని.. త్వరలోనే ఆయనకు కాలం కలిసి వస్తుందని జోష్యం చెప్పారు. పరిస్థితులు కలిసి వచ్చి కేసీఆర్‌కు రాజయోగం రానుందని విశ్లేషించారు. ఈ సందర్భంగా ఆయన చెప్పిన ట్వీట్ వైరల్‌గా మారింది. సామాజిక మాధ్యమాలతోపాటు వ్యక్తిగతంగా జ్యోతిష్యం చెబుతూ ప్రశాంత్ కిని నెట్టింట్లో హల్‌చల్ చేస్తుంటారు. ఆయన చెప్పే జ్యోతిష్యంపై ప్రజల్లో బాగా నమ్మకం ఉండడంతో ఆయనను ఫాలో అవుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జాతకం చెప్పారు. కేసీఆర్‌కు ప్రస్తుతం పరిస్థితి ఎలా ఉంది? భవిష్యత్‌లో ఎలా ఉండబోతున్నదనేది శనివారం తన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆ పోస్ట్ కాస్త నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది.

### కేసీఆర్ జ్యోతిష్యం ఇలా ఉంది..

'రాహు అంతరదశ ప్రారంభమైన సమయంలో కేసీఆర్ ముఖమంత్రి పదవిని కోల్పోయారు. కేసీఆర్ జాతకం ప్రకారం.. రాహు నుంచి కుజుడు 12వ స్థానంలో కూర్చున్నాడు. 2024 సెప్టెంబర్ నుంచి గురుడు దశ ప్రారంభమైంది. అక్టోబర్ 2026లో రాజకీయంగా విఫలమవుతారు. కానీ 2027 జనవరిలో అతడి భవిష్యత్ అనేది అనూహ్యంగా మారుతుంది' ప్రశాంత్ కిని పోస్టు చేశారు.

### మళ్లీ ముఖ్యమంత్రి యోగం


తెలంగాణలో రాజకీయ పరిస్థితులు మారుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల ఘోరంగా వైఫల్యం చెందుతున్న నేపథ్యంలో మరోసారి కేసీఆర్ అవసరం తెలంగాణలో ఉన్నట్టు కనిపిస్తోంది. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్నే జ్యోతిష్యుడు ప్రశాంత్ కిని చెప్పాడని బీఆర్ఎస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్ ముఖ్యమంత్రి అవడం పక్కా అని గులాబీ వర్గాల్లో పూర్తి విశ్వాసం ఏర్పడింది.



# నేటి తెలంగాణలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు..

## నిర్వహణకు సర్వం సిద్ధం

**వారధి న్యూస్, హైదరాబాద్ :** తెలంగాణ గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. రేపటి నుంచి (అక్టోబర్21) 27వ తేదీ వరకూ జరిగే మెయిన్స్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తెలిపింది. ఈ పరీక్షలను 31,382 మంది అభ్యర్థులు రాయనున్నారు. రేపు మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 వరకు 46 కేంద్రాల్లో పరీక్షలు జరగనున్నాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల్ని పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారుల ఏర్పాట్లు చేశారు. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో 46 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నట్లు టీఎస్‌పీఎస్సీ అధికారులు వెల్లడించారు. 2011 సంవత్సరం తర్వాత గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కోసం తెలంగాణ ప్రభుత్వం బయోమెట్రిక్ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించింది. పరీక్ష కేంద్రాలు, పరిస ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనుంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ కేంద్రాల్లో ఐపీఎస్ అధికారాలకు బాధ్యతలు అప్పగించింది. పరీక్షా కేంద్రాల వద్ద గూమికూడవద్దంటూ పోలీసులు సూచనలు జారీ చేశారు.




## హోటల్‌లో 122 కిలోల
# కుళ్లిన చికెన్

**హానికరమైన రంగులు కలిపి మాంసం, కాలం చెల్లిన మసాలాలు గుర్తింపు**
**నిజామాబాద్‌లో పలు హోటళ్లకు నోటీసులు**

**వారధి న్యూస్, హైదరాబాద్ :** నిజామాబాద్‌లోని రెండు ఇంటర్నేషనల్‌హోటళ్లలో షాకింగ్ విషయాలు వెలుగు చూశాయి. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని లాహరి, వంశీ ఇంటర్నేషనల్ హోటల్స్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు శనివారం రాత్రి తనిఖీలు చేశారు. ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాలతో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్‌వీ జోతిర్మయి ఆధ్వర్యంలో అధికారులు స్టార్ హోటల్స్, ప్రముఖ హోటల్స్, రెస్టారెంట్లలో దాడులు నిర్వహించారు. లహరి హోటల్ లో 122 కిలోల కుళ్లిన మాంసం ఉత్పత్తులు, ప్రమాదకరమైన రంగులు కపిన చికెన్ గుర్తించారు. బూజు పట్టిన కూరగాయలు, ఫంగస్ ఉన్న మిర్చి మసాల పేస్ట్ ల నిల్వలపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వంశీ హోటల్ లో 24 వేల విలువ చేసే హానికరమైన రంగులతో కూడిన మాంసపు ఉత్పత్తులు గుర్తించారు. రెండు ఇంటర్ నేషనల్ హోటల్స్ కు నోటీసులు జారీ చేశారు. ప్రజారోగ్యం తో చెలగాటం అడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి తప్పులు పునరావృతం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు మందంచారు.

# మరో వివాదంలో కౌశిక్‌రెడ్డి


- యాదగిరిగుట్టపై భార్యతో కలిసి ఫొటోషూట్
- నెట్టింట ఆసక్తికర చర్చ



**వారధి న్యూస్, హైదరాబాద్ :** తరచూ ఏదో ఓ వివాదంలో ఇరుక్కునే హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మరో వివాదంలో చిక్కుకున్నట్టు కనిపిస్తోంది. గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు చీర గాజులు చూపిస్తూ చేసిన వ్యాఖ్యలు రాజకీయ ప్రకంపనలు సృష్టించగా.. ఆ తర్వాత శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో నువ్వెంత అంటే నువ్వెంతా అంటూ చేసుకున్న విమర్శలు దాడులకు దారి తీయటం సంచలనంగా మారిం. ఆ ఘటన తర్వాత సైలెంట్ అయిన పాడి కౌశిక్ రెడ్డి.. తాజాగా మరోసారి తెరపైకి వచ్చారు. ఆవారం తన సతీమణి శాలిని జన్మదినం సందర్భంగా.. ఆయన తన సోషల్ మీడియా అకౌంట్ల వేకగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో.. తన సతీమణితో ఉన్న ఫొటోలు, వీడియోలను పంచుకున్నారు. అయితే.. ఆ ఫొటోలు, వీడియోలు.. తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాగిరిగుట్ట పైన తీసుకున్నవి కావటమే ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియోలు, ఫొటోలు ఇప్పుడు వైరల్‌గా మారగా.. వాటిపై చర్చ నడుస్తోం. కౌశిక్ రెడ్డి పంచుకున్న ఫొటోల్లో.. ఆలయ వీధుల్లో తన భార్యతో కసి ఉన్న ఫొటోలతో పాటుగా తన భార్య సింగిల్‌గా తీయించుకున్న ఫొటోలు కూడా ఉన్నాయి. ఫొటోలే కాకుండా.. వీడియోలు కూడా ఉండగా.. వాటికి మంచి మెలోడీ సాంగ్ పెట్టి రీల్స్ రూపంలో పోస్ట్ చేశారు. అయితే.. తన భార్య శానితో కలిసి యాదాగిరిగుట్టపైన ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి.. ఆలయ నియమ, నిబంధనలకు వ్యతిరేకంగా ఫొటో షూట్ నిర్వహించుకున్నారంటూ నెట్టింట చర్చ మొదలైంది.

## బంగాళాఖాతంలో
# మరో అల్పపీడనం..

**తెలంగాణలో రెండు రోజుల పాటు వర్షాలు!**



**వారధి న్యూస్, హైదరాబాద్ :** బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడుతుందని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. దీని ప్రభావంతో రెండు రోజుల పాటు ( అక్టోబర్ 21,22) తెలుగురాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణలో పలు జిల్లాల్లో ఉరుములు.. మెరుపులతో కూడిన వర్షం పడుతుంది. దీంతో తెలంగాణలో ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుంది. నైరుతి తీరానికి ఆనుకుని పశ్చిమ బంగాళాఖాతానికి ఉత్తర తమిళనాడు తీర ప్రాంతంలో ఆవర్తనం విస్తరించి ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి సగటున 5.8 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని.. ఎత్తుకు వెళ్లేకొద్దీ నైరుతి దిశగా వంగి ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. మరో ఆవర్తనం సైతం అండమాన్ సముద్ర ప్రాంతంలో సగటున సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉందని వెల్లడించారు. ఇది ఉత్తర దిశగా పయనించి అక్టోబర్ 23వ తేదీనాటికి వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. దీని ప్రభావంతో తెలంగాణలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు.. మరో రెండు రోజులు ఒక మోస్తరు వర్షాలు పడతాయని ఐఎండీ తెలిపింది. దీంతో రెండు రోజుల పాటు (అక్టోబర్ 21,22) నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, ఆసిఫాబాద్, కరీంనగర్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి,రాజన్న సిరిసిల్ల, వరంగల్, హన్మకొండ, పెద్దపల్లి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.

# స్పందన

బీసీ ప్రజలు సంఘటిత ఉద్యమంతో, రాజకీయ శక్తిగా ఎదగాలి లి- తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీరాజ్ సంస్థలలో గత మూడు దశాబ్దాలుగా బీసీలకు అమలు జరుగుచున్న రిజర్వేషన్స్ 34% నుంచి 23% నికి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తగ్గించిన నేపథ్యంలో, 2023 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలప్రచారంలో,కాంగ్రెస్ పార్టీచేసిన వాగ్దానం మేరకు రాష్ట్రంలో అధికారంలోకి వస్తే, రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ కల్పిస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా ప్రకటించింది.
నేడు రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి బీసీలకు స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్స్ ను కల్పించాల్సిందేనని బీసీ సంఘాలు,పార్టీలు,మేధావులు ఉద్యమిస్తున్న ఈ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే %+ూ%,18 ని విడుదల చేసింది. అయితే స్థానిక సంస్థలలో బీసీలకు కల్పించిన రిజర్వేషన్స్ నే ఎందుకు తగ్గించాల్సి వచ్చిందన్న విషయాన్ని తెలుసుకోవాలంటే , 73వ రాజ్యాంగ సవరణ చట్టంలో పొందుపరిచిన అంశాలను పరిశీలిస్తే,73వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగబద్ధత కల్పిస్తూ, దేశంలో స్థానిక సంస్థలలో ఎస్సీ ఎస్టీలకు మాత్రమే జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కల్పించబడినవి,కాని బీసీల రిజర్వేషన్స్ మాత్రం రాష్ట్ర పాలకుల విచక్షణకు వదిలివేయబడినది అంటే బీసీప్రజల రేజర్వేషన్స్ కు రాజ్యాంగ బద్ధతనే లేదని స్పష్టమగుచున్నది, గడిచిన 3 దశాబ్దాల కాలంలో బీసీల రిజర్వేషన్స్ కు రాజ్యాంగ బద్ధత కల్పించాలని ఏ పాలిత పార్టీ ఆలోచించనే లేదు, అందువలన మొత్తం రిజర్వేషన్స్ 50% పరిమితి మించినందుననే రాజ్యాంగ బద్ధత లేని బీసీ రిజర్వేషన్స్ ను తగ్గించడం జరిగింది.
అందుకే మాన్యవర్ కన్సీరామ్ గారు బీసీ ప్రజల గురించి అన్న మాటలు అక్షర సత్యం.లి" ఈ దేశంలో అతి ప్రధానమైన సమస్య ఏదైనా ఉందంటే అది బీసీ ప్రజల సమస్యనె అన్నారు." 77 ఏళ్ళ స్వతంత్ర దేశంలో, రాష్ట్రంలో పాలించే అధికారం లేకపోవడం మూలంగా అభివృద్ధి చెందిన అన్ని రంగాలలోని అవకాశాలకు దూరంచేయబడి అడుక్కునే బతుకులకు బీసీ ప్రజలు వదిలివేయబడినారు. 1931లొ బ్రిటిష్ పాలకులు చేసిన జనగణనలొ వెనకబడిన కులాల జనాభ గణననె చివరిదిగ మిగిలింది. ఏడు దశాబ్దాల స్వతంత్ర భారత దేశంలో దేశ జనాభ గణనను 7సార్లు లెక్కించిన సమయంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో 6 సార్లు గతంలో బీజేపి పార్టీ, అధికారంలొ వున్న సమయంలో ఒకసారి జనగణన చేసినప్పటికి వెనకబడిన కులాల జనాభ లెక్కించబడలేదు ప్రస్తుతం అధికారంలో వున్న బీజేపి ప్రభుత్వానికి రెండవ సారి జనగణన చేసే అవకాశం వున్న వెనకబడిన కులాల జనాభను లెక్కించలేమని ఖరాఖండిగా చెప్పారు, దేశ జనాభాలో సగభాగం వున్న బీసీకులాల ప్రజల జనాభను ఏడు దశాబ్దాలుగా లెక్కించకుండ తీరని అన్యాయానికి, గురిచేసి అభివృధికి దూరం చేసిన పాలక పార్టీలు కాంగ్రెస్, బీజేపి పార్టీలే బాధ్యత వహించాలి. వెనకబడిన కులాల జనాభ గణన చేయడానికి పాలకులకు భయమెందుకు? ఏడు దశాబ్దాల స్వంత పాలనలో అధికారంలో, అభివృధిలొ, ఉపాధి ఉద్యోగఅవకాశాలలో మా భాగమెక్కడని? ఎవరు కబ్జా చేసారని? అడుగుతారనే కదా పాలకుల భయం, ఖచ్చితంగా అడిగే బీసీ విద్యావంతుల తరం ఎదిగి వచ్చింది. తప్పక ప్రశ్నిస్తారు. ఈ దేశంలో బీసీ ప్రజలని గుర్తించడానికే అర్ధ శతాబ్దం పట్టిందంటే ఎంతటి దౌర్భాగ్యం.
రాష్ట్రంలో బీసీ ప్రజలకు, స్వాతంత్రం వచ్చిన 26 ఏండ్ల తర్వాత విద్యా, ఉద్యోగాలలో కేవలం 25% రిజర్వేషన్ కల్పించారు,అదే విదంగా కేంద్ర ఉద్యోగాలలో 27% రిజర్వేషన్స్ కల్పించడానికి 46 ఏండ్లు పట్టింది.కేంద్ర విద్యా సంస్థలలో బీసీప్రజలకు 27% రిజర్వేషన్ కల్పించడానికి 61,ఏండ్లు పట్టిందంటే ఎంత నిర్లక్ష్యం చేయబడ్డారో చరిత్రనే సాక్ష్యంగా నిలిచింది.
రాష్ట్రంలో సమగ్ర కులగణనలలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అన్ని కులాల యొక్క స్థితిగతులకు సంబంధించిన సమాచారం సేకరించిన తర్వాత ప్రజల ముందు ఉంచాలి.
రాజ్యాంగ సవరణ లేకుండా,రాష్ట్రంలో బీసీ కులాల జనగణన సమాచారంతో స్థానిక సంస్థల్లో బీసీప్రజలకు 42 శాతం రిజర్వేషన్స్ పెంచడం సాధ్యమవుతుందా? 73వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం బీసీ ప్రజలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్స్ కల్పించే అంశం పొందుపరచనందున,స్థానిక సంస్థలలొ బీసీ ప్రజలకు కల్పించే 42 శాతం రిజర్వేషన్స్, సుప్రీంకోర్టు న్యాయ సమీక్ష ముందు నిలబడగలుగుతుందా,? గతంలో 1986 లో ఎన్టీఆర్ ప్రభుత్వం బీసీ ప్రజలకు విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్స్ 25% నుంచి 44 శాతానికి పెంచడం జరిగింది కానీ రాష్ట్ర హైకోర్టు పెంచిన రిజర్వేషన్స్ కొట్టివేయడం జరిగింది. కావున బిసి ప్రజలు సంఘటిత ఉద్యమాలతో ఎస్సీ ఎస్టీ. ప్రజలకు రాజ్యాంగంలో కల్పించినలి" జనాభా దామాషా"లి పద్ధతిని బీసీ ప్రజలకు కూడా పొందుపర్చడానికి, అదేవిధంగా మొత్తం రిజర్వేషన్స్ 50 శాతం పరిమితిని మించ రాదనె నిబంధనను పూర్తిగా తొలగించడానికి, రిజర్వేషన్స్ కల్పించడానికి బీసీ ప్రజలకు మాత్రమే విధించిన క్రిమిలేయర్ ను పూర్తిగా ఎత్తివేయడానికి, మరియు రాష్ట్రంలో వచ్చే రెండు నెలల్లో జరిగే అన్నికులాల సమగ్ర జనగణన సమాచారం ప్రజల ముందు ఉంచడానికి కోర్టులలో ఎదురయ్యే సవాళ్లను అదికమించడానికి ప్రజాస్వామ్య బద్దంగా బీసీప్రజలు మరో తెలంగాణ ఉద్యమానికి సిద్ధం కావాల్సిన అవసరం వుంది.



**అక్కల బాబు గౌడ్,**
**స్టేట్ జనరల్ సెక్రటరీ,**
**సమాజ్ వాది పార్టీ,**
**తెలంగాణ స్టేట్. 9704356216**

# నాగర్ కర్నూల్ నియోజకవర్గ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తా

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు ప్రతి పేద వ్యక్తికి చేరాలన్నదే తన ఆత్రుత తపన
- ఈనెల 22న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన అవకాశాలపై అవగాహన సదస్సు.
- స్వయం ఉపాధి దిశగా యువత కు అవకాశాలు కల్పించాలి.
- నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి



**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్, ఎం ఎస్ ఎం ఈ, అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రతి వ్యక్తికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నదే తన ఉద్దేశమని, ప్రతి వ్యక్తిని ఆర్థికంగా అభివృద్ధి పరిచాలన్నదే తన లక్ష్యమని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, స్థానిక శాసనసభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా అదనపు కలెక్టర్లు సీతారామారావు దేవ సహాయం , గద్వాల అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల అధికారులు, బ్యాంక్ అధికారులతో ఈనెల 22వ తేదీన నాగర్ కర్నూల్ పట్టణంలో చేపట్టనున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల అవగాహన సదస్సుపై నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అనేక రకాల పథకాలను ప్రజలకు నిరుద్యోగ యువతీ యువకులకు చేరువ చేసే దిశగా జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కార్యక్రమాన్ని ఈనెల 22వ తేదీన నాగర్ కర్నూలు పట్టణంలోని తేజా కన్వెన్షన్ హాల్ నందు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమంలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ మరియు ఎం ఎస్ ఎం ఈ,వివిధ బ్యాంకులకు సంబంధించిన ఉన్నతాధికారులు పాల్గొంటారని, ప్రభుత్వాలు అందించే పలు పథకాల కు సంబంధించిన రుణాల మంజూరి, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు లాంటి విషయాలను వివరిస్తారని తెలియజేశారు. నాగర్ కర్నూల్ లో నిర్వహించే అవగాహన సదస్సు ఒక మోడల్ సదస్సుల ఉంటుందని ఎంపీ తెలిపారు. ప్రజలు తమకు అనుకూలమైన రుణాలను పొందడంతోపాటు అవసరమైన వారికి రుణాల మంజూరు తో పాటు బ్యాంకుల గ్యారెంటీని అందించేలా కార్యక్రమం ఉంటుందని ఎంపీ తెలిపారు. ముఖ్యంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని యువతి యువకులు వ్యాపారవేత్తలుగా మారే అవకాశాలను తెలియజేస్తారని సూచించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం లోని వివిధ శాఖలకు చెందిన ఉన్నత అధికారులు ఈ అంశాలను తమ శాఖ పరిధిలోని అధికారులకు తెలియజేసి ఆయా శాఖల యందు తమ పేర్లు నమోదు చేసుకున్న వారందరినీ అవగాహన సదస్సు కు హాజరయ్యేలా చూడాలని తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అన్ని రకాల పథకాలు ప్రజలకు వివరించాలని అధికారులు, బ్యాంకు అధికారులకు ఎంపీ సూచించారు. బ్యాంకులు అందించే రుణ సదుపాయం, సబ్సిడీ లాంటి అంశాలు నిరుద్యోగ యువతీ యువకులకు తెలుపాలని కోరారు. అదేవిధంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో మరిన్ని ప్రాంతాల్లో కెనరా బ్యాంకు సేవలందించాలని అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అదేవిధంగా ప్రతి వ్యక్తికి కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకాల ద్వారా రుణాలు అందించే విధంగా బ్యాంకర్లు సిద్ధంగా ఉండాలని కోరారు. ముఖ్యంగా నాగర్కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడుకు చెందిందిన నియోజకవర్గమని ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజల ఆర్థిక అభ్యున్నతికి బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి వ్యక్తికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రుణాల గురించి తెలియాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. సిఎస్ఆర్ నిధులతో విద్యా వైద్యానికి ఖర్చు చేసి మెరుగైన వసతులు కల్పించాలనే ఉద్దేశంతోనే నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఎస్సీ, ఎస్టీ, బిసి గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలలో మూత్రశాలలు అవసరమైన త్రాగునీరు ,విద్యుత్తు , ఫ్యాన్లు మౌలిక వసతుల ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీ తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్య వైద్యానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి వ్యక్తికి అందాలనే ఉద్దేశంతోనే నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు నాగర్ కర్నూల్ పట్టణంలో పెద్ద స్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించడం చాలా సంతోషనియమని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని తేజ కన్వెన్షన్ హాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు స్వయం ఉపాధి సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అన్ని రకాల ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ తెలిసేలా, వివిధ బ్యాంకులు అందించే రుణాలు, సబ్సిడీలు నిరుద్యోగ యువతీ యువకులకు తెలిసేలా అవగాహన ఈ సదస్సు ద్వారా కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఈ నెల 22వ తేదీన జరగబోయే స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు విజయవంతం అయ్యేటట్లు చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు నిరుద్యోగ యువతీ యువకులకు తెలియజేసే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ప్రతి డిపార్ట్మెంట్ అందిస్తున్న పథకాలు, సబ్సిడీలు, ప్రయోజనాలు తెలియజేసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ అవగాహన సదస్సుకు వివిధ బ్యాంకులు అందిస్తున్న రుణ సదుపాయం లాంటి విషయాలు తెలియజేసేలా స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాయని, చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే విధంగా మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు తెలి యజేయాలన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని యువతీ యువకులకు ఐటిఐ, డిప్లమా కోర్సుల తదనంతరం ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అవగాహన కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న అన్ని రకాల ప్రభుత్వ పథకాలను ఈ సందర్భంగా అవగాహన కల్పిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిచే అవగాహన కలిగించే విధంగా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో జరగనున్న అవగాహన సదస్సుకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరవుతారని, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేలా అధికారులు చూడాలన్నారు. అన్ని వర్గాల యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పించే దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలియజేశారు. డిగ్రీ విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడటానికి ఒక మైలురాయిగా ఈ అవగాహన సదస్సు నిలుస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. అందుకు పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రతి యువకుడు పాల్గొనేలా అధికారులు చూడాలని సూచించారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జరిగే అవగాహన కార్యక్రమం నిరుద్యోగ యువతకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయనీ, నవంబర్ చివరిలో నాగర్కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఋణమేళ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జోనల్ అధికారి శ్రీనివాస్, సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ అవార్డు ఎన్జీవో అధ్యక్షుడు వెంకట్, నాగర్ కర్నూల్ డి ఆర్ డి ఏ చిన్న ఓబులేసు, డీఈవో గోవిందరాజులు, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి నజీమ్ అలీ, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి రామ్ లాల్ , ,డి ఆర్ డి ఓ ,ఉమాదేవి, ఎల్ డి ఎం శ్రీనివాసులు, కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ ,కాన్ఫిడరేషన్ ఆఫ్ మైక్రో స్మాల్ మీడియం ఎంటర్ప్రైజెస్ కోఆర్డినేటర్ పి శ్రీనివాస్, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ ఎస్టీ ఎంటర్ప్రైజెస్ ప్రెసిడెంట్ నల్లబాబు, నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల జిల్లాల బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమ శాఖల ఆర్ సి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని సన్మానించిన గ్రామ ప్రజలు



**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని శ్రీరాంనగర్, చెర్ల కొండాపూర్ గ్రామాలలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గత బి.ఆర్.ఎస్ పాలనలో కనీసం గ్రామాలలో రోడ్ల విషయంలో ఇతర ఏ సమస్యలను వారు పట్టిం చుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చొరవ తీసుకొని గ్రామాల్లోని సమస్యలకు, రోడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ద్వారా నిధులు కేటాయి ంచారని తెలిపారు. రాయికల్ మండలంలోని అల్లీపూర్ నుండి శ్రీరాం నగర్ ఎల్లమ్మ టెంపుల్ వరకు రూ. కోటి 50 లక్షల నిధులు,రాయికల్ మండలం చెర్ల కొండపూర్ నుండి మైతాపూర్ వరకు రూ.కోటి ఎనభై ఆరు లక్షల నిధులు రోడ్లకు మంజూరు చేయించారని అన్నారు.ఈ సందర్భంగా శ్రీరాంనగర్,చెర్ల కొండాపూర్ గ్రామాలకు చెందిన ప్రజలు జీవన్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## ఈనెల 29న మందకృష్ణ మాదిగ రాక

**ఉమ్మడి నల్లగొండ జిల్లా మాదిగల ధర్మయుద్ధ సదస్సును జయప్రదం చేయండి**

**ఎంఎస్పి నల్గొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ**

**వారధి న్యూస్, నల్గొండ:** ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను మోసం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ, ఈనెల 29న జిల్లా కేంద్రంలో జరగబోయే మాదిగల ధర్మయుద్ధం ఉమ్మడి నల్లగొండ జిల్లా సదస్సును జయప్రదం చేయటానికి ఆదివారం స్థానిక అంబేద్కర్ భవన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం ఎంఎస్పి నల్గొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎస్పి ఉమ్మడి నల్లగొండ జిల్లా కో-ఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి మాదిగలతో తియ్యగా మాట్లాడి, వారికి ప్రేమ ఉన్నట్లు నటిస్తూ, మాదిగల హక్కులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్ట్ 1న సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణపై తీర్పు ఇచ్చినా, రేవంత్ రెడ్డి తెలంగాణలో వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటించినా, తరువాత మాట మార్చారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నమ్మక ద్రోహం చేస్తూ, ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా, విద్యా శాఖ పరిధిలో 11 వేలకు పైగా టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా భర్తీ చేసిందని, ఇది మాదిగలకు న్యాయసమ్మతం కాదని ఆయన ఆరోపించారు. ఈనెల 29న జరగబోయే మాదిగల ధర్మయుద్ధ సదస్సులో పెద్ద సంఖ్యలో పాల్గొని, ఈ పోరాటం విజయవంతం చేయాలని మాదిగ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగ, సూర్యాపేట, భువనగిరి యాదాద్రి జిల్లాల ఎంఎస్పి అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, నల్ల చంద్రస్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్రులు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**వారధి న్యూస్, జగిత్యాల ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో గంగపుత్రులు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.ఆదివారం జగిత్యాల జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో చింత కుంట చెరువు వద్ద మత్స్యకారులకు 100% సబ్సిడీతో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చింత కుంట చెరువులో 2 లక్షల చేప పిల్లలు విడుదల చేయటం జరిగిందని,జగిత్యాల నియోజకవర్గం లో 155 చెరువుల్లో దాదాపు 20 లక్షల చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,జిల్లా మత్స్య శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,జిల్లా సంఘం అధ్యక్షులు ప్రవీణ్, పట్టణ సంఘం అధ్యక్షులు గుమ్ముల అంజయ్య,కౌన్సిలర్ లు బాలే లత శంకర్,పద్మ పవన్, జుంభర్తీ రాజ్ కుమార్,పాంబాల రాంకుమార్, క్యాదాసు నవీన్,పాక్స్ డైరెక్టర్ ఆరుముల్ల గంగారం, బాల ముకుందం,జుంభర్తీ శంకర్ పాల్గొన్నారు.



# మాలల ఆత్మ గౌరవ సభకు తరలిరండి

- మాల మహానాడు రాష్ట్ర నేత కుంద మల్లికార్జున్
- ఆత్మ గౌరవ సభ వాల్ పోస్టర్ విడుదల

**వారధి న్యూస్, నాగర్ కర్నూలు బ్యూరో :** ఈ నెల 27న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన మాలల ఆత్మగౌరవ సదను జిల్లాలోని మాలలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర నేత కుందా మల్లికార్జున్ పిలుపునిచ్చారు ఆదివారం అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండల పరిధిలోని మాధవాని పల్లి, బి కే తిరుమలాపూర్, లక్ష్మాపూర్, వంగురోనిపల్లి, కొత్తపల్లి, మొల్కమామిడి, వెంకటేశ్వర్ల భావి, తుర్కపల్లి, మన్ననూరు, తదితర గ్రామాలలో పర్యటించి ఈనెల 27న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జెడ్పీ గ్రౌండ్ లో మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించే మాలల ఆత్మగౌరవ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర నేతలుకుంద మల్లి కార్జున్, కల్ములనా సరయ్య,మద్దెల దివాకర్ లు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో ప్రతి ఇంటి నుంచి ప్రతి గ్రామం నుంచి మాలలు తరలివచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేయాలని ఎస్సీ వర్గీకరణ జరిగితే మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. మాలలంతా రాజకీయాల కు అతీతంగా తరలి వచ్చి బహిరంగ సభ లను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు రాష్ట్రంలో ఉన్న మాల ప్రజా ప్రతినిధులతో పాటు మాల మేధావులతో పాటు నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు వెంకటేశ్వర్లు, యశ్వంత్, బాబు,అరుణ్, రంజిత్ ,గోవర్ధన్ ,అంజి, కృష్ణ , కేశవులు భీమయ్య, అంబ నారాయణ, చంద్రమౌళి, రాగున వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలి

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వి పర్వతాలుడిమాండ్



**వారధి న్యూస్, నాగర్ కర్నూలు బ్యూరో :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరకాలం కావస్తున్న రైతులకు వేయాల్సిన రైతు భరోసా డబ్బులు వేయకపోవడం దుర్మార్గమని వెంటనే వేయాలని సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అచ్చంపేట పట్టణంలోని టీఎన్జీవో భవనంలో సిపిఎం పార్టీ అచ్చంపేట అమ్రాబాద్ పదర ఏరియా మూడవ కామ్రేడ్ సైదులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి పర్వతాలు పాల్గొని మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం వల్లనే ఈ రాష్ట్రంలో ఉండే ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల ముందు అనేక బహిరంగ సభలలో రాష్ట్ర ప్రజలకు అనేక వాగ్దానాలు ఇవ్వడం జరిగిందని ఏ ఒక్క వాగ్దానం కూడా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆత్మ విమర్శ సమీక్ష చేసుకొని రైతులకు ఇచ్చిన భరోసా హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాంగనే కాంగ్రెస్ ప్రభుత్వము రైతు భరోసా సంవత్సరానికి 15 వేల రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేస్తామని చెప్పారని ఇప్పటివరకు ఒక్కసారి కూడా రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయలేదని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇస్తామని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా 50 శాతం మాత్రమే రుణమాఫీ అయిందని మిగతా 50 శాతం రైతులకు రుణమాఫీ కాలేదని దాని పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రకటించాలని రైతులకు బ్యాంకు తో సంబంధం లేకుండా రెండు లక్షలు రైతుల ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ మహాసభలలో గత మూడు సంవత్సరాలు ప్రజల కోసం చేసిన పోరాటాలను ఆత్మ పరిశీలన చేసుకొని భవిష్యత్తులో తీసుకునే కర్తవ్యాలను తీసుకొని ముందుకెళ్లి సిపిఎం పార్టీ గ్రామ గ్రామాన విస్తరించే టందుకు కృషి చేయాలని ఈ మహా సభ సందర్భంగా వారు అన్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన మండల కమిటీ 3 మండలాల్లో పార్టీ విస్తరణ కోసం రాబోయే కాలంలో స్థానిక సమస్యలను గుర్తించి గ్రామాలలో ప్రజా ఆందోళన పోరాట కార్యక్రమాలు బలంగా నిర్వహించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిఎల్ దేశ నాయక్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శంకర్ నాయక్ మండల కార్యదర్శి మల్లేష్, మండల నాయకులు సైదులు, అడ్వకేట్ మల్లేష్, శివకుమార్ బి రాములు నిర్మలమ్మ వెంకటయ్య, బక్కయ్య ,వాల్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఛార్జింగ్ పురుగుల మందు పిచికారీ పంపులు, సోలార్ ట్రిప్స్ పంపిణి



**వారధి న్యూస్, నాగర్ కర్నూలు బ్యూరో** : మండల ంలోని సింగారం, ఐనోల్ గ్రామాల్లో ఆదివా రం ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద రైతులకు వ్యవసాయ పరికరాలు ఛార్జింగ్ స్ప్రే పంపులు, చేలో పురుగులు, దోమల నివారణకు సోలార్ ట్రిప్స్ పంపణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రైతులను ఉద్దేశించి ఫౌండేషన్ డివో లింగస్వామి యాదవ్ మాట్లాడుతూ అచ్చంపేట మండలాన్ని తమ సంస్థ దత్తత తీసుకోవడం జరిగిందని రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంభించాలని రసాయన ఎరువుల పురుగుల మందులను తగ్గించాలని కోరారు.రైతులకు సబ్సిడీ పై మరిన్ని పరికరాలు అందించుటకు చర్యలు తీసుకుంటామని రైతులందరికితమ సంస్థ సహాయకరిగా ఉంటుందాన్నారు. ఈ కార్యక్రమం లో ఫౌండేషన్ సీ ఎఫ్ చరణ్, సింగారం ఉమ్మడి గ్రామ పంచాయతీ ట్రైనర్ రవీందర్ లబ్ధిదారులు, రైతులు పాల్గొన్నారు.



# స్వచ్ఛత దివ్యత్వంతో...

## అనాథ ఆశ్రమంలో శ్రీ సత్యసాయి సంస్థ సభ్యుల స్వచ్ఛత సేవలు..

వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి : శ్రీ సత్యసాయి బాబా అవతార ప్రకటన దినోత్సవం సందర్భంగా జగిత్యాల శ్రీ సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఆదివారం 4 గంటల పాటు సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఇందులోభాగంగా స్వచ్ఛత నుండి దివ్యత్వం" అనే కార్యక్రమంలో స్థానిక శివ గాయత్రి అనాథ ఆశ్రమంలో స్వచ్ఛత సేవలు(క్లీనింగ్ సేవ) "ప్రేమతరు"లో మొక్కలు నాటడం జరిగింది.అదేవిధంగా ఆశ్రయం పొందుతున్న వారికి ఉదయం అల్పాహారం అందించి వారితో పాట కలిసి టిఫిన్ చేశారు.ఆశ్రమంలో అత్యవసరంగా అవసరం ఉన్న రైస్ ,ఇడ్లి కుక్కర్ లను అందించారు. ఈ కార్యక్రమంలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ బట్టు రాజేందర్, సేవాదళ్, యూత్ కోఆర్డినేటర్లు బట్టు శ్రీలత, గుండ అర్చన, ఠాకూర్ నారాయణ్ సింగ్, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.








# పట్టభద్రులకు చేయుతనందిస్తా

- ఎయిడెడ్ స్కూల్ టీచర్లకు హెల్త్ కార్డులు కోసం కృషి
- ఎమ్మెల్సీ అభ్యర్థి,ఆల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత నరేందర్ రెడ్డి



**వారధి న్యూస్, జగిత్యాల ప్రతినిధి :** సమాజంలో విద్యావ్యవ స్థను మార్చాల్సిన అవసరం ఎంతగానో ఉందని,నూతన విద్యా విధానం ద్వారా సమాజంలో ఎన్నో మార్పులు రావడానికి ఆస్కారం ఉందని ఆల్ఫోర్స్ విద్య సంస్థల అధినేత,ఎమ్మెల్సీ అభ్యర్థి స్థానిక డాక్టర్.వి. నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం జగిత్యాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరు కృషి చేసి ఉత్తమంగా ఉండాలని, విద్యార్థులకు అన్ని రకాలుగా తోడ్పాటు అందించి అగ్రగామిగా నిలవాలని సూచించారు. పట్టభద్రులకు అన్ని విధాలుగా చేయుతనిస్తానని, వారికి అన్ని రంగాలలో ప్రాధాన్యం కల్పించే విధంగా కృషి చేస్తానని చెప్పారు.నిర్లక్ష్యానికి గురైనటువంటి వర్గానికి తోడ్పాటు అందించి వారి అభివృద్ధి లక్ష్యంగా ఎన్నికల బరిలో ఉన్నానని, ముఖ్యంగా ఉద్యోగాల కల్పనలో వారికి చేయూతనివ్వడమే కాకుండా కావలసినటువంటి వాటిని సమకూర్చి ఉద్యోగాలు సాధించే విధంగా ప్రోత్సాహం అందిస్తానని అందుకు అనుగుణంగా ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్ అదిలాబాద్ నియోజకవర్గాల కేంద్రంగా ఉచిత కోచింగ్ సెంటర్లను ప్రారంభించి శిక్షణ ఇప్పిస్తూ వారిని ఉద్యోగాల వైపు పయనించే విధంగా కృషి చేస్తానని చెప్పారు. గ్రంథాలయాలను ఇ-లైబ్రరీగా తీర్చిదిద్దుతానని, పాఠకులకు అన్ని రకాలుగా వసతులు కల్పించి వారికి చేయూతనిస్తానని ప్రకటిస్తూ నిరుద్యోగ నిర్మూలన లక్ష్యంగా పట్టభద్రుల అభివృద్ధి ముందుకు కొనసాగుతానని తెలిపారు. ప్రభుత్వపరంగా వారికి అందే సహాయం కూడా వచ్చేటట్టుగా చేస్తానని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో చాలా వనరులు ఉండడమే కాకుండా ఉద్యోగ అవకాశాలు సైతం చాలా ఉన్నాయని వాటన్నిటిని పట్టబద్రులందరూ సద్వినియోగం చేసుకొని పటిష్టంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. ఉద్యోగులకు సైతం కొన్ని సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలను పరిష్కరించే విధంగా కార్యక్రమాలను రూపొందించి కార్యచరణలను అమలు కు కృషి చేస్తానని తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొలాస విశ్వవిద్యాలయంలో మౌలిక సదుపాయాలు మెరుగుకై కృషి చేయడంతో పాటు సమీపంలోని కొండగట్టులోని జెఎన్టియు కళాశాలను విశ్వవిద్యాలయం హోదా వచ్చేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. నూతన విద్యా విధానం ద్వారా విద్యా సంస్థలకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా నిబంధనలను సడలిన్చే విధంగా ప్రభుత్వానికి విన్నవిస్తానని తెలిపారు.ఎయిడెడ్ స్కూల్ టీచర్లకు హెల్త్ కార్డులు వచ్చే విధంగా కృషి చేస్తానని, స్కూల్లో టీచర్లకు ఎదురవుతున్న 010 చెల్లింపు విధానాన్ని అమలు చేసినందుకు ప్రణాళికను రూపొందిస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యోగ అవకాశం మెరుగుపరచడంలో ప్రైవేటు ఉపాధ్యాయులు అందరికీ వారికి హెల్త్ కార్డు జారీ చేసే విధంగా చర్చలు జరుపుతామని చెప్పారు.ముఖ్యంగా నేటి సమాజంలో పట్టభద్రులు చాలా కీలకంగా వ్యవహరిస్తున్నారని నిర్ణయాత్మక పాత్రను పోషిస్తూ ప్రభుత్వాన్ని ఆలోచింపచేస్తుందని చెప్పారు.అతి కీలకమైనటువంటి ఓటరు నమోదులో అర్హత కలిగిన పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకొని రానున్నటువంటి శాసనమండలి ఎన్నికలలో అభివృద్ధిని ఆకాంక్షించే విద్యాధికుడైన తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్లు రామకృష్ణ, నరేష్,వి.రవీందర్ రెడ్డి, వేణు, వి.సతీష్ కుమార్, టిపిడిఎంఎ ప్రతినిధులు, వివిధ పాఠశాలల, జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు, కరస్పాండెంట్స్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే మహారాష్ట్ర అభివృద్ధి

**వారధి న్యూస్, నాగర్ కర్నూలు బ్యూరో:** కాంగ్రెస్ పార్టీతో నే మహారాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండో రోజు ఆదివారం యావత్ మాల్ మండలంలోని పార్వ, కర్లి పాండ, చించాఘడ్, వాక్డ గ్రామలాలలో స్థానిక నాయకులకు కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మహారాష్ట్ర యావత్ మాల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్,అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ.మహారాష్ట్రలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో యావత్ మాల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని స్థానిక ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో పర్యటించి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కాబట్టి ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.



## ఉచిత వైద్య శిబిరాలను
# సద్వినియోగం చేసుకోవాలి




**వారధి న్యూస్, కూకట్‌పల్లి :** ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ జయ శంకర్ కాలనీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం జయ శంకర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో శ్రద్ధ గ్లోబల్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతు ఉచిత మెడికల్ క్యాంపులను నిర్వహించటం గొప్ప పరిణామం అని అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు డి. వై. నాయుడు, ఎంబీబీఎస్, ఏ ఎఫ్ ఐ హెచ్(మెడికల్ డైరెక్టర్) సౌమ్య(గైనకాలోజిస్ట్), ఉమా(ఫిజిషియన్), వెంకట కుమారి, విజయ్ భార్గవ్(జనరల్ మెడిసియన్) స్టాఫ్ స్వప్న, సుధారాణి, సువర్ణ, అనిల్ తో కలిసి ప్రజలకు ఈసీజి, బిపి, షుగర్, జనరల్ హెల్త్ గైనకలజిస్ట్, ఫిజీషియన్ సేవలు అందించారు. సుమారు 350 మంది వినియోగించుకున్నారు. కార్యక్రమంలో ఎస్సై ఎం. విగ్నేష్, జయ శంకర్ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో రైతు భరోసా కోసం
# బీఆర్ఎస్ నిరసన
### పోలీసులకు, నిరసనకారులకు మధ్య తోపులాట



**వారధి న్యూస్, సిద్దిపేట:** రైతు భరోసా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ చేపట్టిన నిరసన సమరానికి దారితీసింది. ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించిన బిఆర్ఎస్ నాయకులు, పోలీసులు అడ్డుకుంటుండటంతో సంఘటన ఉద్రిక్తంగా మారింది. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో, నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు యత్నించారు. అయితే, పోలీసులకు మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. బిఆర్ఎస్ నాయకులు, "పోలీసులు నిరసనను అడ్డుకుంటున్నారు" అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంలో, రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. "పెట్టుబడి సాయం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు" అని ఆయన ఆరోపించారు. అంతేకాక, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు శాంతియుతంగా నిరసన చేపట్టుతున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తున్నట్లు విమర్శించారు. రైతులకు కావలసిన రెండు పంటలకు సంబంధించి రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, నాయకులు లింగం, సత్యనారాయణ, గొల్ల రాములు, సల్లూరు మల్లేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణిని సన్మానించిన ఎమ్మెల్యే



**వారధి న్యూస్, వనపర్తి:** పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు ముకుంద రెడ్డి అరుణ దంపతుల కుమార్తె శ్రావణి, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో పబ్లిక్ హెల్త్ సెక్టార్లో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం విశేషం. ఆదివారం వనపర్తి లోని నంది హిల్స్ వద్ద జరిగి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, శ్రావణిని అభినందిస్తూ శాలువాలతో సన్మానించారు. ములంగా మాట్లాడుతూ, "కుటుంబ పరిస్థితులను సమన్వయం చేసుకుంటూ ఓపెన్ క్యాటగిరీలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం అభినందించదగ్గ విషయమని" ఎమ్మెల్యే శ్రావణిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుప్పిరెడ్డి అశోక్ రెడ్డి, కుటుంబ సభ్యులు కరుణాకర్ రెడ్డి, ఆనందలక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను తిట్టడమే
# బీఆర్ఎస్ పనిగా పెట్టుకుంది

- పాలనను విస్మరించి పదేండ్లు బీఆర్ఎస్ రాష్ట్రాన్ని లూటీ చేసింది
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి
- కామారెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రమాణస్వీకారోత్సవంలో మంత్రి జూపల్లి కృష్ణారావు



**వారధి న్యూస్, కామారెడ్డి:** బీఆర్ఎస్ నేతలు పొద్దున లేస్తే కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఎక్సైజ్ , పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కామారెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. పదేళ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తే ఇవాళ మేము ఏం పని చేయాల్సి వచ్చేది కాదన్నారు. పదేళ్ల రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీకే దక్కుతుందని తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని మంత్రి కోరారు. రాష్ట్రంలో మరో నాలుగు లక్షల మందికి దీపావళి తర్వాత రుణమాఫీ చేస్తామని, రైతు భరోసా విషయంలో విధి విధానాలు రూపకల్పన జరుగుతుందని అందుకే కొంత ఆలస్యం జరుగుతుందని చెప్పారు. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన లూటీని గ్రాడ్యుయేట్లు గమనించి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

## పేదల ఇళ్ళు కూల్చి కేసీఆర్
# డబుల్ బెడ్రూం ఇళ్ళు ఇస్తుండు
### మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శ



**వారధి న్యూస్, సిద్దిపేట :** రేవంత్ రెడ్డి మూసిలో పేదల ఇండ్లు కూలగొట్టి కెసిఆర్ కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం గజ్వేల్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లన , కొండపొచ్చమ్మ సాగర్ బాధితులపై కపట ప్రేమ చూపిస్తున్నారన్నారు. పేదలకు డబల్ బెడ్రూమ్ ఇస్తానని గొప్పగా చెప్తుండు మల్లన్న సాగర్ , కొండపోచమ్మ బాధితులకు పాత ఇండ్లకు 694 కోట్లు , ఇంటి యజమానికి ఉపాది కింద 7 లక్షల 50 వెలు ఇచ్చాం. ఇంట్లో పెళ్ళికాని మొగ పిల్లవాడైన ఆడపిల్లలకు 5 లక్షల ఇచ్చాం. అన్ని వసతులతో కూడిన డబల్ బెడ్రూమ్ ఇచ్చాం, పెళ్ళికాని పిల్లలకు 250 గజాల కాళి స్థలం ఇచ్చాం. డబల్ బెడ్రూమ్ గజ్వేల్ పట్టణ నడిబొడ్డున ఇచ్చాం, కానీ నువ్వు మూసీల ఇండ్లు కూల్చి , కేసీఅర్ కట్టించిన డబల్ బెడ్రూమ్ ఇచ్చిండని ఏద్దేవా చేశారు. కేసీఅర్ ఎలాగైతే భూ నిర్వాసితులకు డబల్ బెడ్రూమ్ కట్టి ఇచ్చి నట్టు రేవంత్ రెడ్డి కూడా కట్టి ఇవ్వాలన్నారు. మూసి బాధితులకు గచ్చి బౌలిలో 250 గజాల ఇల్లు కట్టి ఇవ్వాలి. మల్లన్న సాగర్ లో కేసీఅర్ అన్యాయం చేసిండా లేక ముసిలో రేవంత్ అన్యాయం చేస్తుండా ప్రజలు గమనిస్తున్నారన్నారు. 675 ఎకరాల లో భారత దేశం లో నెంబర్ వన్ అర్ అండ్ అర్ కాలని నిర్మించి ఇచ్చాం. పేదల కోసం కేసీఅర్ డబల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టి ఇస్తే మూసి బాధితులకు ఇచ్చి రేవంత్ డబ్బా కొట్టు కుంటుండు. ఐ ఎ వై కింద కాకుండా మంచి ఇండ్లు కట్టి ఇచ్చిందు. మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు డబల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వలేదని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్తుండు. 3414 గజ్వేల్ లో డబల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టి ఇచ్చినం. గచ్చీ బౌలి లో 470 ఎకరాల్లో ఉన్నా భూమిలో మూసి బాధితులకు కట్టి ఇవ్వండని డిమాండ్ చేశారు. 8 వేల బాధితులకు 250 గజాల ఇంటి స్థలాలు ఇచ్చి నిర్మాణానికి 5 లక్షలు ఇచ్చాం. మేము 30 లక్షల ఇండ్లు కట్టి ఇచ్చీనంను మూసి బాధితులకు ఏం ఇచ్చినవ్ రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. ముంపు గ్రామాల బాధితులకు 2 వేల కోట్లు కేసీఅర్ ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. మీ ప్రభుత్వం వచ్చి ఏడాది అయిన మల్లన్న సాగర్ నిర్వాసితులకు రూపాయి అయిన ఇచ్చారా అని ప్రశ్నించారు. సొల్లు వాగుడు , అబద్ధాలు , గ్లోబల్స్ ఎందుకు . తునికి బొల్లారం లో 400 ఎకరాల్లో భూ నిర్వాసితుల కోసం ఇండస్ట్రియల్ పార్క్ కట్టిండు. వర్గల్ మండలం లో పరిశ్రమలు రాకుండా కాంగ్రెస్ వాళ్ళు అడ్డ పడుతున్నారు. ఆ రోజు కోర్టులలో ఉండి ప్రాజెక్ట్‌లను అడ్డుకొని ఈ రోజు రూపాయి ఇవ్వకుండా గ్లోబల్ ప్రచారం చేస్తున్నారు. మల్లన్న సాగర్ నిర్వాసితులకు మిగిలిన వారికి నష్ట పరిహారం ఇవ్వండని డిమాండ్ చేశారు.

## నిత్యానందరావు నియామకం పట్ల హర్షం



**వారధి న్యూస్, వనపర్తి :** ఆచార్య వెలుదండ నిత్యానంద రావు, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ గా ఎన్నిక కావడం పట్ల వనపర్తి జిల్లా సాహితీ కళా వేదిక అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్, నిత్యానంద రావు దాదాపు నాలుగు దశాబ్దాల పాటు ఉస్మానియా యూనివర్సిటీలో అధ్యాపకుడిగా, ఆచార్యుడిగా సేవలు అందించినట్లు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం అధిపతిగా మరియు బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా ఆయన సమర్థవంతంగా విధులు నిర్వర్తించారని, ఎంతో మంది పి.హెచ్.డి., ఎం.ఫిల్ విద్యార్థులకు పర్యవేక్షకుడిగా వ్యవహరించినట్లు పేర్కొన్నారు. నిత్యానంద రావు నియామకం పట్ల సాహితీవేత్తలు జనజ్వాల, కందూరు నారాయణ రెడ్డి, బైరోజు చంద్ర శేఖర్, డా. తూర్పింటి నరేష్ కుమార్, డా. బి. శ్యాం సుందర్, డా. భానుప్రకాశ్, బండారు శ్రీనివాస్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.




## రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు

**వారధి న్యూస్, గండిపేట్:** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి. రాజేందర్ గౌడ్ తెలిపారు. పి.వి. నర్సింహ్మారావు ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నెంబర్ 191 వద్ద, మెహిదీపట్నం నుంచి ఆరాంఘర్ వైపు వచ్చే దారిలో ఉన్న కల్వర్టు వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ పోలీసులు బారికేట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ జి. రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ, "ప్రజలు వాహనాలను నడిపే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ట్రాఫిక్ నియమనిబంధనలను పాటిస్తూ సురక్షిత డ్రైవింగ్ చేయాలి" అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రాజేందర్, కానిస్టేబుల్ సురేష్, హెచ్. జి. చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడి కుటుంబానికి పిఆర్‌టియు (టిఎస్) ఆర్థిక సహాయం

**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం జగ్గసాగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పి ఆర్ టి యు (టి .ఎస్) సంఘ క్రియాశీల సభ్యులు కోగుల రవిబాబు ఈ నెల 2 న ఆకస్మిక మరణం పొందారు. ఈ సందర్భంలో పి. ఆర్ . టి. యు టి ఎస్ సంఘం బాధ్యతగా రవిబాబు కుటుంబానికి చేయూతను అందించడానికి నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆర్మూర్ పట్టణంలో ఉంటున్న వారి సతీమణి మంజులకు రూ. 1 లక్ష ల చెక్కును పి. ఆర్. టి. యు (టి. ఎస్) జగిత్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు, యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి లు అందించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగప్రసాద్, బాలకిషన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చిన్నయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మల్లారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేణుగోపాల్, రాష్ట్ర కార్యదర్శులు సుధాకర్, లక్ష్మీ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన వారికి పథకాలు చేరేందుకు
# ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు

**మందముల పరమేశ్వర్ రెడ్డి**

**వారధి న్యూస్, కుషాయిగూడ :** రాష్ట్రంలో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు చేరేందుకు ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి చక్రిపురలోని శ్రీకృష్ణ కన్వెన్షన్‌లో నిర్వహించిన పార్టీ సమావేశంలో పరమేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమం, అభివృద్ధినే లక్ష్యంగా ప్రజా పాలన సాగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేశారని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన వారికి అందించడమే లక్ష్యంగా ఇందిరమ్మ కమిటీలు పనిచేస్తాయన్నారు. త్వరలో పూర్తిస్థాయి కమిటీలను ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ ధనపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీత రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చల్లా శ్రీనివాసులు శెట్టికి సన్మానం

**వారధి న్యూస్, వనపర్తి :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛైర్మెన్ గా నియమితులైన చల్లా శ్రీనివాసులు శెట్టి, వనపర్తికి వచ్చిన తొలి సందర్భంగా, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి, బ్యాంకింగ్ రంగంలో జాతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా, ఎస్‌బిఐ ఛైర్మెన్ గా చల్లా శ్రీనివాసులు, విద్యార్థుల అభివృద్ధికి 100 విద్యాసంస్థలు, నైపుణ్య సంస్థలను ఏర్పాటు చేయాలన్న మిషన్ ప్రకటించారు. మా జిల్లా వాసి అయిన శ్రీనివాసులు ప్రతిభాపాటవాలతో అత్యున్నత స్థానానికి చేరుకున్నందుకు నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, గౌడ్ నాయక్ పాల్గొన్నారు.



## వానాకాలం రైతు భరోసాను ఎగగొట్టటం
# రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే

- కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి
- రైతుల ఖాతాలో వెంటనే రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్
- రంగినేని అభిలాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు

**వారధి న్యూస్, పానుగల్ :** పానుగల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. రైతు భరోసా అమలులో ప్రస్తుత పరిస్థితులను తీవ్రంగా విమర్శించిన నాయకులు, రాష్ట్రంలో రైతుల సంక్షోభాన్ని గుర్తుచేశారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ వ్యాఖ్యలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందని వారు అన్నారు. వానాకాలంలో పంట సీజన్‌కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టడం వల్ల లక్షలాది మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ రైతులకు అవసరమైన పెట్టుబడి సాయాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రైతు భరోసాకు డబ్బులు లేని కారణంగానే ప్రభుత్వం ఈ డ్రామాలు ప్రారంభించిందని అభిప్రాయపడ్డారు. రు-ణమాఫీ మోసం చేసిన ప్రభుత్వం ఇప్పుడు రైతు భరోసాలోనూ మోసం చేస్తున్నది, ఈ పర్యాయంగా రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, రుణమాఫీ మరియు రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ మోకరాయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పానుగల్ మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ధాన్య కొనుగోలు కేంద్రాన్ని
# ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా



**వారధి న్యూస్, జనగామ :** జనగామ నియోజకవర్గంలోని తరీగొప్పుల మండలంలోని, ముస్త్యాల గ్రామం లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, నియోజక వర్గంలోని కొమురవెల్లి మండలం ముత్యాల గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... జనగామ నియోజకవర్గంలో ప్రతి మండలాల్లో ప్రతి రైతులకు ధన్యకొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రైతులు ఎవ్వరు దారారులను నమ్మి మోసపోవద్దు అని నియోజకవర్గం రైతులకు పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గారితో పాటు తరీగొప్పు మరియు కొమురవెల్లి మండల బి ఆర్ ఎస్ నాయకులు వివిధ గ్రామాల బి ఆర్ ఎస్ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.




## సుభాష్ సంతాభ సభలో పాల్గొన్న
# స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**వారధి న్యూస్, హనుమకొండ :** బీమారం,ఇటీవల గుండెపోటుతో మరణించిన సీనియర్ ఆంధ్రజ్యోతి క్రైమ్ రిపోర్టర్ నాయకపు సుభాష్ సంతాభ సభలో స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని,వారి చిత్ర పటానికి పూల మాలాలు వేసి నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ...జర్నలిస్ట్ వృత్తికి న్యాయం చేస్తూ ప్రజల సమస్యల పట్ల అంకిత భావంతో పని చేసే గొప్ప వ్యక్తి సుభాష్ అని అన్నారు.20 సంవత్సరాలుగా తనతో వ్యక్తి గతంగా కూడా ఎంతో సన్నిహితులుగా సుభాష్ ఉండేవారని గుర్తు కి చేసుకున్నారు. బీమారం అభివృద్ధి, ప్రజల సమస్యలను పలుమార్లు తన దృష్టికి తీసుకు వచ్చారని పేర్కొన్నారు.తన గురించి కాకుండా అందరి కోసం ఆలోచించే గొప్ప వ్యక్తి ఈ రోజు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు.సుభాష్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. సుభాష్ పేరు పై కమిటీ హాల్ నిర్మాణానికి వరంగల్ ఎంపీకడియం కావ్య గారి ఫండ్స్ నుండి 20 లక్షల రూపాయలు మంజూరు చేపిస్తాని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ గారు.
స్థానిక కార్పొరేటర్ జక్కుల అనిత వెంకటేశ్వర్లు, జర్నలిస్ట్ యూనియన్ నాయకులు. మరియు సీనియర్ జర్నలిస్టు తదితరులు పపాల్గొన్నారు.

# నవంబర్ 23న చలో ఇందిరా పార్క్

**వారధి న్యూస్, వనపర్తి :** డి.ఏ, పిఆర్సి మరియు పెండింగ్ బిల్లుల తక్షణ పరిష్కారం కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ధర్మ గ్రహ దీక్ష నవంబర్ 23న నిర్వహించనున్నట్టు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరప్రసాద్ గౌడ్ తెలిపారు. అక్టోబర్ 22న పాఠశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన, అక్టోబర్ 28న మండలాలలో తాహసిల్దార్లకు వినతిపత్రం ఇవ్వడం, నవంబర్ 3న జిల్లా కేంద్రాలలో కలెక్టర్ల వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం, అలాగే నవంబర్ 23న ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల అధ్యక్షులు వి. రాములు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, జిల్లా నాయకులు కిరణ్, ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం



**వారధి న్యూస్, పెబ్బేరు:** టిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పెబ్బేరులో బిఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దిష్టిబొమ్మను దహనం చేసి రాస్తారోకో నిర్వహించారు. సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ అధికారం కోసం రైతు భరోసా పదిహేను వేల రూపాయలు ఇస్తానని మాయ మాటలు చెప్పి, తీరా గద్దెనెక్కాక రైతు భరోసాను పక్కనబెట్టేసిన రేవంత్ సర్కార్ వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం ముగింపు దిశకు వచ్చిన రైతులు రైతు భరోసా కోసం రైతులకు నిరాశే ఎదురాశే మిగిలిందని అన్నారు. రైతులకు సకాలంలో పెట్టుబడి సాయం ఇవ్వకుండా అన్నదాతలకు మోసం చేసిన రేవంత్ ప్రభుత్వాని తీర్వంగా విమర్శించారు. కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు వనం రాములు, దిలీప్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ సాయినాథ్, వైస్ చైర్మెన్ కర్రె స్వామి, కౌన్సిలర్లు చిన్న ఎల్లారెడ్డి, గోపి బాబు,పార్వతి, నాయకులు వెంకటేష్ రాజశేఖర్, మేకల ఎల్లయ్య, హరిశంకర్ నాయుడు, విశ్వరూపం, ఈశ్వర్, మధు, జూదం వెంకటేశ్, రామచంద్రయ్య , సందీప్ రెడ్డి, వెంకటన్న, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## పెబ్బేరు ఉమ్మడి మండల
## గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**వారధి న్యూస్, పెబ్బేరు:** పెబ్బేరు ఉమ్మడి మండల గౌడ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నుకోవడం జరిగింది. గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి ఆర్థికంగా,విద్యా,సామాజిక,వ్యాపార రంగాలలో ఎదగాలని రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు ఎస్.రామన్ గౌడ్,జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు పలుస శ్రీనివాస్ గౌడ్ కోరారు . ఆదివారం పెబ్బేరులోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి పెబ్బేరు మండల గౌడ కులస్తుల ఎన్నికలు జరిగాయి. పెబ్బేరు ఉమ్మడి మండల గౌడ సంఘం అధ్యక్షులుగా ఎం శ్రీనివాస్ గౌడ్,కార్యనిర్వహణ అధ్యక్షులుగా జి నరసింహ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా జి.రాఘవేందర్ గౌడ్,ఉపాధ్యక్షులుగా రమేష్ గౌడ్,ఉమేష్ గౌడ్‌బీ కార్యనిర్వహణ కార్యదర్శులుగా ప్రభాకర్ గౌడ్,పి రాజు గౌడ్‌బీ కార్యదర్శిగా బలరాం గౌడ్, కోశాధికారిగా ఎస్.రంగస్వామి గౌడ్ ఎంపికఅయ్యారు. అదేవిధంగా గౌడ సంఘ యువజన ఉమ్మడి మండల అధ్యక్షులుగా అల్వాల సాయి తేజ గౌడ్, ఉపాధ్యక్షులుగా భరత్ గౌడ్,రాకేష్ గౌడ్‌బీప్రధాన కార్యదర్శిగా ఎం నవీన్ గౌడ్,కార్యనిర్వహణ అధ్యక్షుడిగా నెల్లికొండ మోహన్ గౌడ్,కార్యదర్శిగా శివకుమార్ గౌడ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సర్వాయి సర్దార్ పాపన్న ఆశయాలు నెరవేర్చాలని ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా వనపర్తి జిల్లా కేంద్రంలో సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహాన్ని త్వరలో విగ్రహాఆవిష్కరణ జరుగుతుందన్నారు.ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలన్నారు.దీంతోపాటు త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో గౌడ కులస్తుల గెలుపునకు ఐక్యతతో ముందుకు వెళ్లాలన్నారు.కొన్ని గ్రామాలలో కల్లు విక్రయాలలో భాగంగా వ్యాపారంపై దాడులు జరుగుతున్నాయని,ఇలాంటి వారిని రాజకీయంగా ఎదుర్కోవాలన్నారు.భూముల అభివృద్ధి పేరిట ఈత,తాటి చెట్లను ధ్వంసం చేస్తున్నారని ఎక్సైజ్ అధికారులు చర్య లు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు కే రాజశేఖర్ గౌడ్,జిల్లా గౌడ సంఘం సలహాదారుడు అక్కి శ్రీనివాస్ గౌడ్,పి రవీందర్ గౌడ్,పబ్బశేఖర్ గౌడ్,నరసింహ గౌడ్,వెంకటేష్ గౌడ్,ఎన్.రాములు గౌడ్,బాలరాజు గౌడ్,పులేందర్ గౌడ్,మహాదేవ్ గౌడ్,అశోక్ గౌడ్,పార్థసారథి గౌడు,వినోద్ గౌడ్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామన్ గౌడు,తెలంగాణ ఉద్యమ కారుడు వెంకటన్న గౌడ్,శ్రీనివాస్ గౌడ్,వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ ఆందోళనకు
# రైతులు లేక ఆదరణ కరువు

### అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి నారాయణ గౌడ్

**వారధి న్యూస్, నాగర్ కర్నూలు బ్యూరో:** మాజీ మంత్రి బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రైతుబంధు ఇవ్వడంలేదని కేటీఆర్ ఇచ్చిన పిలుపునకు రైతులు లేక ఆదరణ కరువైందని అమ్రాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి నారాయణ గౌడ్ అన్నారు. ఆదివారం అమ్రాబాద్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ఆందోళన పిలుపునకు నియోజకవర్గంలో రైతులు ఎవరు పాల్గొనక నవ్వుల పాలు అయిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి నారాయణ గౌడ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రేణయ్య %చీూఖ×% జిల్లా అధ్యక్షులు సంతోష్ అన్నారు. గత పది సంవత్సరాల నుండి బిఆర్ ఎస్ నాయకులు భూములను కబ్జాలు చేసుకుని వందల ఎకరాలకు రైతుబంధు పేరుతో ప్రభుత్వ సొమ్మును లూటీ చేసి గుట్టలకు రోడ్లకు అజ్ఞాత భూములకు రైతుబంధు తీసుకొని కేవలం బిఆర్ఎస్ నాయకులు లబ్ధి పొందారని వాటిని అన్నిటిని సరి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్వే చేయించి అసలైన రైతులు ఎవరైతే ఉన్నారో వారికే రైతుబంధు వేయడానికి కొంత సమయం తీసుకోవడం జరిగింది గత ఎన్నికల హామీలు ఎకరాకు 15000 చొప్పున డిసెంబర్ నెలాఖరు వరకు ప్రజా ప్రభుత్వం అందరికీ రైతుబంధు అందిస్తుందని వారు అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అంబ నారాయణ, సింగల్ విండో డైరెక్టర్ కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ తిరుమలయ్య ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఖైరత్, ప్రధాన కార్యదర్శిలు మండలి శివ, జక్క రామాంజనేయులు, టౌన్ అధ్యక్షులు ఎండి నిరంజన్, నరహరి, శేఖర్, బాలు, ఆంజనేయులు ,రజిని, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కఠోర శ్రమతోనే లక్ష్యం నెరవేరుతుంది




## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ చల్లా శ్రీనివాస్ శెట్టి

**వారధి న్యూస్, వనపర్తి :** కఠోర శ్రమ ఉంటే ఎంతటి స్థాయికైనా వెళ్లి లక్ష్యాన్ని చేరుకోవచ్చని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ చల్లా శ్రీనివాస్ శెట్టి అన్నారు. ఎస్.బి. ఐ ఛైర్మన్ తన స్వంత జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని పాత మార్కెట్ యార్డ్ లోని గణేష్ ఆలయంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, డీసీసీబీ ఛైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి, నాగర్ కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్, గద్వాల కలెక్టర్ బీ.ఎం సంతోష్, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిసి, పూల బొకేలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎస్బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాస్ శెట్టి వనపర్తి జిల్లాకు వచ్చిన నేపథ్యంలో, ఆదివారం జిల్లా కేంద్రంలోని కళ్యాణ్ సాయి గార్డెన్స్ లో ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినియోగదారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్బిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద పలు సేవా కార్యమాలకు శ్రీకారం చుట్టారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలకు సైకిల్స్ అందజేత

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద ఎస్బిఐ తరపున వనపర్తి జిల్లా కేంద్రంలోని జడ్పీ హై స్కూల్ (బాలికల)కు చెందిన 50 మంది విద్యార్థినిలకు సైకిల్స్ పంపిణీ చేశారు. ఎస్బిఐ సంజీవని క్లినిక్ ఆన్ వీల్స్ కార్యక్రమం కింద ఇంటి వద్దకే వైద్య సేవలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల ప్రాంతానికి ఈ సేవలను ప్రారంభించారు.





## పీఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత

పీఎం విశ్వ కర్మ యోజన కింద జిల్లాలో 185 మంది లబ్ధిదారులకు రూ.1.47 కోట్ల విలువైన చెక్ తో పాటు రుణ మంజూరు పత్రాలను అందజేశారు. ముద్ర రుణ పథకం కింద 50 మంది లబ్ధిదారులకు రూ. 50 లక్షల విలువైన చెక్ అందజేశారు. స్వయం సహాయక సంఘాలకు రూ.31.96 కోట్ల విలువైన రుణాలకు సంబంధించిన చెక్కు ను అందజేశారు. సామజిక బాధ్యతలు నిర్వహించడంలో ఎస్బిఐ ముందుంటుంది. ఎస్బిఐ ఛైర్మన్ మాట్లాడుతూ కఠోర శ్రమ ఉంటే మనం దేశంలో ఎంతటి స్థాయికి అయిన వెళ్ళగలమని, అందుకు తానే ఉదాహరణ అని చెప్పారు. సామజిక బాధ్యత లు నిర్వర్తించడంలో ఎస్బిఐ ఎప్పుడు ముందంజలో ఉంటుందని అన్నారు. ఎస్బిఐ ఫౌండేషన్ తరపున ఒక సంవత్సరంలో తాము దేశంలో 1000 ప్రభుత్వ పాఠశాలలు స్కూల్స్, 1000 పీహెచ్సీలని అభివృద్ధి చేసినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద తెలంగాణ వ్యాప్తంగా కార్యక్రమలు చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. వనపర్తి జిల్లాలో ఎస్బిఐకి 55% బ్యాంకు డిపాజిట్లు ఉన్నాయన్నారు. వనపర్తిలో ఎస్బిఐ కి 45% మార్కెట్ షేర్ ఉందన్నారు. పీఎం విశ్వకర్మ లోన్స్ ఇవ్వడంలో తెలంగాణ ఎస్బిఐ టీం దేశంలోనే 3వ స్థానంలో ఉంది అన్నారు.



## చల్లా ఎస్బిఐ ఛైర్మన్ కావడం తెలుగు వారికి గర్వకారణం: చిన్నారెడ్డి



దేశంలోనే అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఛైర్మన్ గా మన తెలుగు వ్యక్తి, అందులోను మన పాలమూరు వ్యక్తి చల్లా శ్రీనివాస్ శెట్టి నియామకం కావడం మనకు ఎంతో గర్వకారణం అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి అన్నారు. సీఎస్ఆర్ కింద జిల్లాలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని చిన్నారెడ్డి కోరారు. రాజు గారి కోటను పునరుద్దరణ చేసి, ప్రస్తుతం కొనసాగుతున్న పాలిటెక్నిక్ కాలేజ్ ను స్కిల్ డెవలప్మెంట్ హబ్ గా తీర్చి దిద్దడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు.

## శ్రీనివాస్ శెట్టి కి తెలుగు ప్రజల తరపున అభినందనలు : మల్లు రవి



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఛైర్మన్ గా మన తెలుగు వ్యక్తి, చల్లా శ్రీనివాస్ శెట్టి నియామకం కావడం మనకు ఎంతో గర్వకారణం అని ఎంపీ మల్లు రవి కొనియాడారు. అయన మరింత అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సీఎస్ఆర్ కింద నాగర్ కర్నూల్ జిల్లాలో గిరిజన ప్రాంతానికి " "క్లినిక్ ఆన్ వీల్స్" తో పాటు వనపర్తి, గద్వాల జిల్లాలల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎస్బిఐ సీజీఎం రాజేష్ కుమార్, ఎస్బిఐ బ్యాంకు రాష్ట్ర, ఉమ్మడి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

SPORTS
క్రీడలు




# చరిత్ర సృష్టించిన న్యూజిలాండ్

## బెంగళూరులో ఘన విజయం

చిన్నస్వామి స్టేడియంలో ఐదో రోజు భారత బౌలర్లు అద్భుతం చేయలేకపోయారు. తొలి రోజు.. నాలుగో రోజు ఆటకు అడ్డు పడిన వరుణుడు సైతం టీమిండియా వైపు నిలవలేదు. దాంతో, భారత గడ్డపై న్యూజిలాండ్ జట్టు చరిత్ర సృష్టించింది. 18వ టెస్టు సిరీస్ ఉత్సాహంలో ఉన్న రోహిత్ సేనను బాధలో ముంచేస్తే 8 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. బౌలర్ల అద్భుత ప్రదర్శనతో భారత్‌ను 462 పరుగులకే కట్టడి చేసిన కివీస్.. 107 పరుగుల లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించింది. ఈమధ్యే బంగ్లా దేశ్‌పై 2-0తో టెస్టు సిరీస్‌ను అలవోకగా గెలుపొందిన భారత్‌కు న్యూజిలాండ్ పెద్ద షాకిచ్చింది. శ్రీలంకపై దారు ణంగా ఓడిన కివీస్ సంచలన ప్రదర్శనతో టీమిండియాపై రికార్డు సృష్టించింది. స్వల్ప ఛేదనలో ఓపెనర్లు డెవాన్ కాన్వే(17), టామ్ లాథమ్(0)లు ఓపెనర్లు విఫలమైనా యువకెరటాలు విల్ యంగ్(48 నాటౌట్), రచిన్ రవీంద్ర(39 నాటౌట్)లు ఏకాగ్రతగా ఆడారు. అజేయంగా నిలిచి జట్టును గెలిపించారు. దాంతో, 1988 తర్వాత భారత్‌లో మొదటి గెలుపుతో న్యూజిలాండ్ రికార్డు నెలకొల్పింది. భారీ విజయంతో కివీస్ మూడు టెస్టుల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. రెండో రోజు న్యూజిలాండ్ బౌలర్లు మ్యాట్ హెన్రీ(5/14), విలియం ఓరూర్కే(4/22)ల పేస్ ధాటికి భారత బ్యాటర్లు చేతు లెత్తేశారు. దాంతో, తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 46 పరుగులకే ఆలౌట్ అయి చెత్త రికార్డు మూటగట్టుకుంది. కివీస్ బౌలర్లను ఎదుర్కోలేక తంటాలు పడిన అదే పిచ్ మీద మూడో రోజు, నాలుగో రోజు టాపార్డర్, మిడిలార్డర్ దంచికొట్టారు.

## 46 పరుగుల ఇన్నింగ్స్‌ను ఊహించలేదు : రోహిత్ శర్మ



న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో ఓటమికి తొలి ఇన్నింగ్స్‌లో నమోదు చేసిన స్వల్ప స్కోరే కారణమని సారథి రోహిత్ శర్మ పేర్కొన్నాడు. మ్యాచ్ అనంతరం అతడు మాట్లాడుతూ పలు అంశాలను ప్రస్తావించాడు. “ రెండో ఇన్నింగ్స్‌లో మెరుగ్గా బ్యాటింగ్ చేశాం. తొలి ఇన్నింగ్స్‌లో విఫలం కావడంతో.. 350 పరుగులకు పైగా లీడ్‌ను కరిగించాలంటే.. మరీ ఎక్కువ ఆలోచించకూడదు. మైదానంలోకి దిగి నిలకడగా బ్యాటింగ్ చేయడమే. కొన్ని భాగస్వామ్యాలు చాలా బాగున్నాయి. ముఖ్యంగా రిషభ్-సర్ఫరాజ్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ప్రతి ఒక్కరూ ఆసక్తిగా చూశారు. పంత్ కొన్ని బాల్స్ మాత్రమే డిఫెన్స్ ఆడాడు. ఆ తర్వాత స్వేచ్ఛగా షాట్లు కొట్టాడు. ఇక సర్ఫరాజ్ అద్భుతమైన పరిపక్వత ప్రదర్శించాడు. నాలుగో మ్యాచ్‌లోనే ఇంత స్పష్టంగా ఆలోచించగలగడం విశేషం. నేను గతంలో చెప్పినట్లే.. పిచ్ తేమగా ఉంటుందని అంచనా వేశాం.. మరీ 46 పరుగులను ఊహించ లేదు. న్యూజిలాండ్ బాగా బౌలింగ్ చేసింది. దానిని ఎదుర్కోవడంలో మేము విఫలం అయ్యాం. అందుకే ఇలాంటి ఫలితం వచ్చింది. ఈ ఓటమి నుంచి ముందుకెళ్తాం. గతంలో కూడా మేము ఇంగ్లాండ్ చేతిలో ఓ మ్యాచ్ ఓడిపోయాం.. ఆ తర్వత పుంజుకొని నాలుగు గెలిచాం. జట్టులోని ప్రతి ఒక్కరిలో ఆ స్ఫూర్తి అవసరం” అని రోహిత్ శర్మ పేర్కొన్నాడు.




## డబ్ల్యూటీసీ టేబుల్ టాప్‌లోనే భారత్

స్వదేశంలో భారత్‌కు టెస్టు ఓటమి ఎదురైంది. బెంగళూరు వేదికగా కివీస్‌తో జరిగిన మొదటి టెస్టు మ్యాచ్‌లో టీమ్ఇండియా 8 వికెట్ల తేడాతో పరాజయం చవిచూసింది. దీంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023-25 సీజన్ పాయింట్ల పట్టికలో టీమ్ఇండియాపై ఎలాంటి ప్రభావం పడిందనేది ఆసక్తికరంగా మారింది. అయితే, స్థానం విషయంలో మాత్రం ఎలాంటి మార్పులేదు. పర్సంటేజీలో తగ్గుదల కనిపించింది. ప్రస్తుతం అప్‌డేట్ చేసిన పట్టిక ప్రకారం టీమ్ఇండియానే టాప్‌లో కొనసాగుతోంది. ఇప్పటి వరకు ఆడిన 12 టెస్టుల్లో 8 విజయాలు సాధించిన భారత్ మూడింట్లో ఓడి ఒక దానిని డ్రా చేసుకుంది. దీంతో టీమ్ఇండియా ఖాతాలో 98 పాయింట్లు ఉన్నాయి. పర్సంటేజీలో 74.24 శాతం నుంచి 68.06 శాతానికి పడిపోయింది. ఆస్ట్రేలియా (62.50), శ్రీలంక (55.56) ఆ తర్వాత స్థానాల్లో వరుసగా ఉన్నాయి. ఈ విజయంతో న్యూజిలాండ్ ఆరో స్థానం నుంచి నాలుగుకు ఎగబాకింది. కివీస్ 44.40 శాతంతో కొనసాగుతోంది. మూడో సారి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు భారత్ చేరుకోవాలంటే ఈ ఎడిషన్‌లోనూ టాప్-2లో నిలవాలి. ప్రస్తుతం మొదటి స్థానంలోనే ఉన్నప్పటికీ.. ఇప్పుడీ ఓటమితో రాబోయే మ్యాచ్‌లు అత్యంత కీలకంగా మారాయి. భారత్ ఇంకా 7 టెస్టులు ఆడనుంది. కివీస్‌తో రెండు, ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల్లో తలపడనుంది. ఇందులో కనీసం 4 మ్యాచుల్లో గెలిస్తేనే టాప్-2లో నిలవగలం. అదీనూ ఎలాంటి పాయింట్ల కోత లేకుండా చూసుకోవాలి. స్లో ఓవర్ రేట్ ఉంటే ఆ ప్రభావం పాయింట్లపైనా, పర్సంటేజీపైనా పడుతుంది.

## న్యూజిలాండ్‌తో చివరి రెండు టెస్టులకు వాషింగ్టన్ సుందర్..

న్యూజిలాండ్‌తో మిగిలిన రెండు టెస్టులకు వాషింగ్టన్ సుందర్‌ను జట్టులోకి తీసుకున్నారు. ఈ మేరకు బీసీసీఐ ఒక ప్రకటన విడుదల చేసింది. అక్టోబర్ 24 నుంచి రెండో టెస్టు పుణె వేదికగా ప్రారంభంకానుంది. ఈ మ్యాచ్‌కు ముందు సుందర్ జట్టుతో కలుస్తాడు. నవంబర్ 1 నుంచి ముంబయి వేదికగా సిరీస్‌లో చివరి (మూడో) టెస్టు మొదలవనుంది. బెంగళూరులో జరిగిన తొలి టెస్టులో టీమ్ఇండియా ఓటమిపాలైన సంగతి తెలిసిందే. స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అయిన వాషింగ్టన్ సుందర్ భారత్ తరఫున ఇప్పటివరకు నాలుగు టెస్టులు ఆడాడు. బ్యాటింగ్‌లో 265 పరుగులు చేసిన అతడు.. బౌలింగ్‌లో ఆరు వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుతం దిల్లీతో జరుగుతున్న రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో సుందర్ (152బీ 269 బంతుల్లో 19 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీతో ఆకట్టుకున్నాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు దిగి అదరగొట్టిన ఈ తమిళనాడు ఆల్‌రౌండర్ సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్ ఫిట్‌నెస్‌పై ఆందోళన ఉండటంతో టాప్ ఆర్డర్‌ను కవర్ చేయడానికి ముందు జాగ్రత్తగా సుందర్‌ను కివీస్‌తో మిగిలిన రెండు టెస్టులకు ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.





## జర్మనీతో సిరీస్‌కు భారత హాకీ జట్టు ఖరారు

సొంతగడ్డపై జర్మనీతో జరగబోయే రెండు మ్యాచ్‌ల ద్వైపాక్షిక సిరీస్‌కు భారత పురుషుల హాకీ జట్టును హాకీ ఇండియా ఆదివారం ప్రకటించింది. హర్మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలో 22 మందితో కూడిన జట్టును వెల్లడించింది. మిడ్ ఫీల్డర్ వివేక్ సాగర్ ప్రసాద్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నా డు. అలాగే, లైంగిక ఆరోపణలతో ఫిబ్రవరిలో జాతీయ జట్టుకు దూరమైన డిఫెండర్ వరుణ్ కుమార్ తిరిగి జట్టులోకి వచ్చాడు. లైంగిక ఆరోపణల కేసు నుంచి బయటపడిన తర్వాతే వరుణ్ తిరిగి జట్టులోకి వచ్చాడని హాకీ ఇండియా వర్గాలు ధ్రువీకరించాయి. అలాగే, ఏషియన్ చాంపియన్స్ ట్రోఫీకి విశ్రాంతినిచ్చిన మన్‌దీప్ సింగ్ తిరిగి స్థానం సంపాదించాడు. అయితే, మిడ్‌ఫీల్డర్ హార్దిక్ సింగ్ గాయం కారణంగా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. రాజిందర్ సింగ్, ఆదిత్య అర్జున్ తొలిసారిగా జాతీయ జట్టు నుంచి పిలుపు అందుకున్నారు. న్యూఢిల్లీలో ఈ నెల 23, 24 తేదీల్లో మ్యాచ్‌లు జరగనున్నాయి.

**భారత హాకీ జట్టు :** గోల్‌కీపర్స్ : క్రిషన్ బహదూర్ పాఠక్, సురాజ్, డిఫెండర్స్ : జర్మన్‌ప్రీత్ సింగ్, అమిత్ రోహిదాస్, హర్మన్‌ప్రీత్ సింగ్(కెప్టెన్), వరుణ్ కుమార్, సంజయ్, సుమిత్, నీలం సంజీవ్, మిడ్‌ఫీల్డర్స్ : మన్‌ప్రీత్ సింగ్, వివేక్ సాగర్, విష్ణుకాంత్, నీలకంఠ, శంషేర్ సింగ్, మహ్మద్ రహీల్ మౌసీన్, రాజిందర్ సింగ్, ఫార్వార్డ్స్ : మన్‌దీప్ సింగ్, అభిషేక్, సుఖ్‌జీత్ సింగ్, ఆదిత్య అర్జున్, దిల్‌ప్రీత్ సింగ్, శిలానంద లక్రా.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com




# ఖైదీ సీక్వెల్
## కన్ఫర్మ్ చేసిన కార్తి

ప్రస్తుతం సినీ ఇండస్ట్రీ లో సీక్వెల్ ట్రెండ్ నడుస్తున్న విషయం తెలిసిందే.. అయితే ఓ కు సీక్వెల్ వస్తుందంటేనే ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతారు.. అలాంటిది ఓ యూనివర్స్.. సెన్సేషనల్ డైరెక్టర్.. అందులో మరో పార్ట్ అంటే.. ఇంక వాళ్లను ఆపడం సాధ్యమేనా..? అయితే ప్రస్తుతం ఫ్యాన్స్ ఎప్పటి నుండో వెయిట్ చేస్తున్న ఒక సీక్వెల్‌పై అప్‌డేట్ వచ్చింది. ఓ కు సీక్వెల్ వస్తుందంటేనే పండగ చేసుకుంటున్నారు ఫ్యాన్స్. అలాంటిది ఓ యూనివర్స్.. సెన్సేషనల్ డైరెక్టర్.. అందులో మరో పార్ట్ అంటే.. ఇంక వాళ్లను ఆపడం సాధ్యమేనా..? ఇప్పుడలాంటి సంచలన సీక్వెల్‌పై అప్‌డేట్ వచ్చింది. చాలా రోజులుగా వేచి చూస్తున్న ఈ పై ఓ క్లారిటీ వచ్చింది. ఇంతకీ ఏంటా సీక్వెల్..? దక్షిణాదిన ఎంతోమంది సంచలన దర్శకులు ఉన్నారు.. కానీ యూనివర్స్ అనేది ఒకటి క్రియేట్ చేయొచ్చు.. ఓ పాత్రలను మరో లోకి తీసుకురావచ్చనే ఐడియా మాత్రం లోకేష్ కనకరాజ్ పరిచయం చేసారు. తనకంటూ ఓ సినీ ప్రపంచాన్ని క్రియేట్ చేసారు. అదే దారిలోనే ప్రశాంత్ వర్మ, ప్రశాంత్ నీల్, నాగ్ అశ్విన్ లాంటి దర్శకులు వెళ్తున్నారిప్పుడు. ఖైదీ, మాస్టర్, విక్రమ్, లియో లాంటి లతో లోకేష్ రేంజ్ అమాంతం పెరిగిపోయింది. ఇప్పుడు ఈయనతో అంటే ఎగిరి గంతేస్తున్నారు హీరోలు. మరోవైపు లోకేష్ కూడా తన ల్లోని పాత్రల్నే తీసుకుని ఒక యూనివర్స్ క్రియేట్ చేస్తున్నారు. రజినీకాంత్ కూలీ మాత్రం దీనికి మినహాయింపు. ఈ చిత్ర షూటింగ్ వేగంగా జరుగుతుందిప్పుడు. లోకేష్ టిక్ యూనివర్స్‌లో భాగంగానే ఖైదీ 2పై చాలా రోజులుగా ప్రచారం జరుగుతుంది. కార్తి కూడా ఈ చిత్రం ఉంటుందని చెప్పుకొచ్చారు. ఈ మధ్యే దీనిపై కన్ఫ్యూజన్ పోయి.. కన్ఫర్మేషన్ వచ్చింది. సమ్మర్ 2025 నుంచి ఖైదీ 2 సెట్స్‌పైకి వస్తుందని తెలిపారు కార్తి. తన నెక్స్ట్ ఇదే అని క్లారిటీ ఇచ్చారు ఈ హీరో. ఖైదీ 2తో పాటు విక్రమ్ 2, లియో 2 కూడా ప్లాన్ చేస్తున్నారు లోకేష్. తన యూనివర్స్‌లో కనీసం 10 లకు సరిపోయే స్క్రిప్ట్స్ సిద్ధం చేసి పెట్టుకున్నారు లోకేష్. ఈ క్రమంలోనే ముందు ఖైదీ 2తో దీనికి ముహూర్తం పెడుతున్నారు.



# వరస సినిమాలకు సైన్ చేస్తున్న నితిన్

హీరో నితిన్ గురించి చెప్పాలి అంటే ప్రస్తుతం ఫ్యాన్స్ అసలు నితిన్ ఎక్కడ ఉన్నారు.. అసలు ఎన్ని లు చేస్తున్నారు అనే డౌట్ లో ఉన్నారు.. అసలు ఈ డౌట్ ఇప్పుడెందుకు వచ్చిందబ్బా అనుకుంటు న్నారా ?? మరి రాదా ప్రస్తుతం ఏ దర్శకుడు చూసినా నితిన్ కోసమే ట్రై చేస్తుంటే..? ఆల్రెడీ 2 లు సెట్స్‌పై ఉన్నాయి.. మనలో మనమాట.. అసలు నితిన్ ఎన్ని లు చేస్తున్నారు..? ఈ డౌట్ ఇప్పుడెందుకు వచ్చిందబ్బా అనుకుంటున్నారా..? మరి రాదా.. ఏ దర్శకుడు చూసినా నితిన్ కోసమే ట్రై చేస్తుంటే..? ఆల్రెడీ 2 లు సెట్స్‌పై ఉన్నాయి.. మరో రెండు డిస్కషన్‌లో ఉన్నాయి.. ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్ట్ నితిన్‌దే అంటున్నారు. అసలేంటి ఈయన జోరు..? విజయాలు వచ్చినా రాకపోయినా నితిన్ జోరు మాత్రం అస్సలు తగ్గట్లేదు. వరసగా ప్రాజెక్ట్స్ సైన్ చేస్తూనే ఉన్నారీయన. ప్రస్తుతం రెండు ల షూటింగ్ చివరిదశలో ఉంది.. మరో 2 లు చర్చల దశలో ఉన్నాయి. క్రేజీ డైరెక్టర్స్‌తో లు సెట్ చేసుకుంటున్నారు నితిన్. ఈ క్రమంలోనే తాజాగా మరో బంపర్ ఆఫర్ ఈయన దగ్గరికి వచ్చింది. ఈ మధ్య వరస ఫ్లాపులతో సతమతమవుతున్నారు నితిన్. భీష్మ తర్వాత ఈయన నటించిన చెక్, రంగ్ దే, మాచర్ల నియోజకవర్గం, మ్యాస్ట్రో, ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్ ఇలా అన్ని లు ఫ్లాప్ అయ్యాయి. ప్రస్తుతం భీష్మ ఫేమ్ వెంకీ కుడుములతో రాబిన్ హుడ్.. వకీల్ సాబ్ ఫేమ్ వేణు శ్రీరామ్‌తో తమ్ముడు లు చేస్తున్నారు నితిన్. ఈ రెండు ల షూటింగ్ చివరిదశకు వచ్చేసాయి. అంతలోనే మరో ప్రాజెక్ట్‌కు కూడా ఓకే చెప్పారు నితిన్. బలగం వేణు చాలా రోజులుగా ఎల్లమ్మ అనే కు కథ రాసుకుని హీరోల దగ్గరికి తిరుగుతున్నారు. నానితో మొదలై ఇద్దరు ముగ్గురు హీరోల దగ్గరికి వెళ్లింది ఆ కథ. చివరికి నితిన్ దగ్గర ఆగినట్లు ప్రచారం జరుగుతుంది. ఫిబ్రవరి నుంచి ఈ ప్రాజెక్ట్ మొదలు కానుంది.

# చీరకట్టులో నభా అందాలు

నన్ను దోచుకుందువటే.. తో ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ.. ఇస్మార్ట్ శంకర్‌తో గుర్తింపు తెచ్చుకున్నారు. తర్వాత కొన్ని ల్లో నటించినా.. అవి అంతగా వర్కవుట్ అవ్వలేదు. మూడేళ్ల కింద యాక్సిడెంట్ అవ్వడంతో.. లకు బ్రేకిచ్చారు నభా నటేష్. ఇన్నేళ్ళ తర్వాత వరస లకు సైన్ చేస్తున్నారు నభా. తాజాగా నిఖిల్ పాన్ ఇండియన్ ప్రాజెక్ట్ స్వయంభులో హీరోయిన్‌గా నటిస్తున్నారు. దీంతో పాటు మరో రెండు లు చర్చల దశలో ఉన్నాయి. మొత్తానికి గ్యాప్ ఇచ్చినా.. భారీ ప్రాజెక్టులతోనే వస్తున్నారు నభా నటేష్.





# కవ్విస్తోన్న 'సప్త సాగరాలు' హీరోయిన్..

కన్నడలో సూపర్ హిట్ అయిన సప్త సాగరాలు దాటి. ఇందులో రక్షిత్ శెట్టి హీరోగా నటించగా.. కథానాయికగా అందరి దృష్టిని ఆకర్షించింది రుక్మిణి వసంత్. బీర్బల్ తో హీరోయిన్ గా తెరంగేట్రం చేసిన ఈ వయ్యారి హిందీలో అప్ స్టైర్స్ అనే లో నటించింది. మొదటి తోనే సూపర్ హిట్ అందుకున్న ఈ వయ్యారికి ఇప్పుడు సోషల్ మీడియా భారీ ఫాలోయింగ్ వచ్చేసింది. సప్త సాగరాలు దాటి తో సౌత్ ఇండస్ట్రీలో ఒక్కసారిగా ఫేమస్ అయ్యింది ఈ హీరోయిన్. ఈ ఆమెకు స్టార్ ఇమేజ్ తెచ్చిపెట్టింది. దీంతో తెలుగుతోపాటు కన్నడలోనూ ఈ బ్యూటీకి వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. కన్నడలో శ్రీమురళీకి జోడిగా భఘీర చిత్రంలో నటించింది. ఈ విడుదలకు సిద్ధమవుతుంది. అలాగే నిఖిల్ సరసన అప్పుడో ఇప్పుడో ఎప్పుడో చిత్రంలో నటిస్తుంది. సుధీర్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ దీపావళి కానుకగా విడుదల కానుంది. వీటితోపాటు కన్నడ, తెలుగులో ఆఫర్స్ అందుకుంది. ప్రస్తుతం తమిళంలో విజయ్ సేతుపతి జోడిగా ఏస్ అనే లో నటిస్తుంది. తాజాగా రుక్మిణి తన ఇన్ స్టాలో షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. జీన్స్ అండ్ వైట్ టాప్ లో ఎంతో సింపుల్ గా కనిపిస్తూనే కాటుక కళ్లు.. నిషా చూపులతో చంపేస్తోంది. ప్రస్తుతం ఈ అమ్మడు ఫోటో చూసి ఫిదా అవుతున్నారు ఫ్యాన్స్.